అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 04 మార్చి 2023



## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-భీమారం

మండలంలోని బూరుగుపల్లి గ్రామంలోని 1,2 అంగన్వాడీ సెంటర్‌లో సామూహిక సీమంతాలు, పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ భుక్య తిరుమల, సర్పంచ్ వడ్లకొండ రమాదేవి గర్భిణులకు సీమంతాలు చేశారు. చిన్న పిల్లలకు అన్న ప్రాసన చేయించారు. అనంతరం సీడీపీఓ, సూపర్‌వైజర్ రజిత ఆధ్వర్యంలో జెడ్పీటీసీ తిరుమలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ, పోతన్‌పల్లి, గోత్రాలగూడెం టీచర్లు దుర్గ, శారద పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను అరికట్టాలి

- తహసీల్దార్ ఎండీ రహీమొద్దీన్

నవతెలంగాణ-వాంకిడి

బాల్య వివాహాలు చేయడం చట్టపరంగా నేరమని తహసీల్దార్ ఎండీ రహీమొద్దీన్ అన్నారు. మండలంలో శుక్రవారం ఓ గ్రామంలో బాల్య వివాహం చేయడానికి ఏర్పాటు చేస్తున్నారనే సమాచారం అందుకున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ ప్రవీణ్‌కుమార్ బాలిక(17) తల్లిదండ్రులను, యువకుడిని తహసీల్దార్ ముందు హాజరుపరిచారు. బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలు, చట్టాలు తెలియజేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం బాల్య వివాహాన్ని రద్దు చేస్తున్నట్టు వారి నుండి హామీ పత్రం రాయించుకున్నారు. ఒకవేళ బాల్య వివాహం చేసినట్టయితే చట్టపరంగా కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# ఆశయం గనం..ఆచరణలో నిర్లక్ష్యం..!

- నత్తనడకన భవన నిర్మాణ పనులు
- జిల్లా వ్యాప్తంగా మంజూరైన 38 హెల్త్ సెంటర్లు
- పూర్తికాని నిర్మాణాలు
- 9చోట్ల నేటికీ స్థలాలే గుర్తించలేదు
- అధికారుల నిర్లక్ష్యమే కారణం

**గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే ప్రభుత్వ లక్ష్యం గనమైనదే. అయినప్పటికీ ఆచరణలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 38 సబ్‌సెంటర్లు నేషనల్ హెల్త్ మిషన్ కింద మంజూరు చేసి ఒక్కో భవన నిర్మాణానికి రూ.16 లక్షలు నిధులు కూడా ప్రభుత్వం విడుదల చేసింది. కానీ పనులు ప్రారంభించి ఏడాది గడుస్తున్నప్పటికీ నేటికీ చాలాచోట్ల పనులు పూర్తికాలేదు. కొన్నిచోట్ల పూర్తి దశకు చేరుకున్నా కనీస వసతులు లేని కారణంగా ప్రారంభానికి నోచుకోవడం లేదు. మరికొన్ని చోట్ల అసలే పనులు ప్రారంభం కాని వైనంపై నవతెలంగాణ కథనం...**

నవతెలంగాణ - దహెగాం

నేషనల్ హెల్త్ మిషన్ కింద జిల్లా వ్యాప్తంగా 38 హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయి. ఇందులో 29 భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. వీటిలో 16 భవనాల నిర్మాణ పనులు దాదాపు పూర్తి దశకు చేరుకున్నాయి. మరో 9చోట్ల స్థలాలను కూడా అధికారులు ఇంకా గుర్తించలేదు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో సబ్‌సెంటర్లు అద్దె గదుల్లో కొనసాగుతున్నాయి. తాజాగా ప్రభుత్వ నిర్ణయంతో నిధులు మంజూరు వల్ల అద్దె భవనాల సమస్యలు తీరి నూతన భవనాలు పూర్తయి, వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటే మెరుగైన వైద్యసేవలు అందుతాయని ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ ఏడాది కాలంగా పనులు నత్తనడకన సాగుతుండడంతో ఎప్పుడు పూర్తవుతాయో, ఎప్పుడు ప్రారంభిస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణం**

జిల్లా వ్యాప్తంగా సబ్‌సెంటర్ భవన నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగడానికి ఇంకా కొన్ని చోట్ల అసలు స్థలాలే గుర్తించకపోవడానికి సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఆయుష్మాన్ భారత్ కింద సబ్‌సెంటర్లకు ప్రభుత్వం వైద్యులను కూడా నియమించింది. దీంతో అద్దె గదుల్లో సదుపాయాలు సరిగా లేవని సంబంధిత వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావడం లేదు. చాలా చోట్ల వారానికి ఒకసారి, రెండుసార్లు మాత్రమే వైద్యులు రాకపోకలు సాగిస్తున్నారని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. పక్కా భవనాలు, సరైన సదుపాయాలు లేవని, తాము వచ్చి చేసేదేముందని అన్నట్టుగా సిబ్బంది వ్యవహరిస్తున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు భవన నిర్మాణ పనులు సైతం త్వరగా పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేలందించాలని ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు వైద్యం కోసం ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. మంజూరైన భవనాలను త్వరలోనే పూర్తి చేసి, అలాగే పూర్తి దశకు చేరుకున్న భవనాలకు నీటి వసతి, విద్యుత్ లాంటి కనీస వసతులు కల్పించి త్వరలోనే ప్రారంభించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**అనువైన స్థలాల కోసం వేచి చూస్తున్నాం : అంజయ్య, ఎన్‌హెచ్‌ఎం డీఈఈ**

జిల్లా వ్యాప్తంగా 38 సబ్ సెంటర్లు మంజూరయ్యాయి. వాటిలో 20 సబ్ సెంటర్ల పనులు ప్రారంభమై వివిధ దశల్లో నిర్మాణాలు కొనసాగుతున్నాయి. మరో 9 సబ్ సెంటర్ల కోసం ఆయా గ్రామాల్లో సరైన స్థలాలు లభించక పనులు ప్రారంభం కాలేదు. మరో పది రోజుల్లో సంబంధిత సబ్ సెంటర్ల నిర్మాణాల కోసం స్థలాలను పరిశీలిస్తాం. ఒక వేల స్థలాలు అనువుగా ఉంటే నిర్మాణ పనులు ప్రారంభిస్తాం. అనువైన స్థలాలు దొరకని సబ్ సెంటర్ల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించి వారి ఆదేశానుసారం నిర్ణయం తీసుకుంటాం.



పునాదుల్లోనే హత్తిని సబ్‌సెంటర్ భవన నిర్మాణ పనులు



బీబ్రాలో నిర్మాణం పూర్తయినా కనీస సౌకర్యాలు లేని భవనం

## జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ డే




నవతెలంగాణ-జైనూర్

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. శుక్రవారం కళాశాలలో ఫేర్‌వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఉంటారన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి వంద శాతం ఉత్తీర్ణులయ్యేలా పోటీపడాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది కూడా కళాశాల పేరు రాష్ట్రస్థాయిలో ముందుండేలా ప్రతి విద్యార్థి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కళాశాలలో రెండేండ్ల నుండి మంచి విద్య బోధిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీదేవితో పాటు బృందానికి కళాశాల విద్యార్థులు అధ్యాపకుల ఫొటోలను స్వయంగా డిజైన్ చేసి బహుమతిగా అందజేశారు. విద్యార్థులు అందించిన ప్రత్యేక బహుమతులకు అధ్యాపకులు అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## వాలీబాల్ కిట్టు అందజేత



నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని పరికెపెల్లి, కొలాంగూడ గ్రామాల్లో యువతకు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ సాగర్ శుక్రవారం వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా సరైన మార్గం ఎంచుకోవాలన్నారు. యువత గంజాయి, మద్యం, సిగరేట్ వంటి దురాలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక శ్రమ, మానసికోల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు ఎవరైన కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. పంట పొలాల రక్షణ, వన్యప్రాణులను వేటడానికి విద్యుత్ తీగలు అమర్చినట్టయితే కఠిన చర్యలు తీసుకుటామని హెచ్చరించారు.

## చదువులో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ-కౌటాల

చదువులో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని మండల నోడల్ అధికారి గావుడె హన్మంతు అన్నారు. శుక్రవారం గుడ్లబోరి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులను ప్రశ్నలడిగి జవాబులు రాబట్టారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం వచ్చేలా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి క్రమశిక్షణను అలవాటు పరిచేలా చూడాలన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు హోంవర్కు ఇచ్చి అది చేసుకొచ్చేలా చూడాలన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, గణితం సామర్థ్యాలపై పట్టు సాధించేలా బోధించాలని సూచించారు. ఆయన వెంట సీఆర్‌పీ దేవన్న ఉన్నారు.

## ధర్మపురికి ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-నిర్మల్

ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా 4 నుండి 9 వరకు నిర్మల్ బస్‌స్టేషన్ నుండి దేవస్థానానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు డిపో మేనేజర్ ఎస్.సాయన్న శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దలకు ఫుల్ టికెట్ రూ. 180, పిల్లలకు రూ.100 టికెట్ ఉంటుందని తెలిపారు. స్వామి భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జాతీయ విజ్ఞాన దినోత్సవం

నవతెలంగాణ-జైనూర్



జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని శుక్రవారం లింగాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో కృషి చేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థిలోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికే సైన్స్‌ఫేర్, విజ్ఞాన కేంద్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## టీఏజీఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జైనూర్

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నట్టు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కోట శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా గణపతి, ఉపాధ్యక్షుడిగా అంకూశ్, కార్యదర్శిగా నగేష్, సహాయ కార్యదర్శిగా కుమ్ర గణేష్, సభ్యులుగా కుడిమెత హన్మంతరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## సీఐకి సాదిక్‌పాషాకు సన్మానం

నవతెలంగాణ-కౌటాల

కౌటాల సర్కిల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన సాదిక్‌పాషాను బీఆర్ఎస్ నాయకులు, మన్నెవార్ల సేవా సంఘం నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మన్నెవార్ల సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మద్య తాగి వాహనాలు నడుపవద్దని ఎస్ఐ విజయ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద ద్విచక్ర వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించారు. వాహనదారులు సరైన ధృవీకరణ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని పేర్కొన్నారు. ఎవరైన మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ రమేష్ నాయక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రవేశాల వేట షురూ..!

- ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల ఇష్టారాజ్యం
- నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్న వైనం
- తెలిసినా పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- సర్కారు పాఠశాలల్లో ప్రవేశాలకు అడ్డంకులు

**జిల్లాలోని కొన్ని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు ప్రవేశాల కోసం నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి. అనుమతులు లేకపోయినా అడ్మిషన్స్ ఓపెన్ అంటూ బహిరంగంగా బోర్డులు పెట్టేశాయి. ఇది తప్పని తెలిసినా విద్యాశాఖ అధికారులు వాటిని అడ్డుకోవడం లేదు. ప్రభుత్వ నిబంధనలను యథేచ్ఛగా తుంగలో తొక్కుతున్నా దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. విద్యా సంవత్సరం ముగియక ముందే ప్రవేశాలు చేపడుతున్నామంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆకర్షించే పనిలో పడ్డాయి. ఫీజులు తగ్గిస్తామని, నాణ్యమైన విద్య లభిస్తుందని చెబుతూ ప్రవేశాలు తీసుకుంటున్నాయి. వీటిని అడ్డుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు మామూలుగా తీసుకుంటూ వదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ విద్యా సంవత్సరం ముగియకముందే ఆయా పాఠశాలలు ప్రవేశాల పేరుతో బోర్డులు పెట్టడం, మరికొందరు గ్రామాల్లో పర్యటిస్తూ విద్యార్థుల పేర్లు నమోదు చేసుకుంటున్నారు. ఫలితంగా సర్కారు బడుల్లో ప్రవేశాల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. విద్యార్థుల సంఖ్య లేక మూతపడుతున్న పరిస్థితి వస్తోంది.**




నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో ప్రయివేటు పాఠశాలలే కాకుండా కార్పొరేట్ సంస్కృతి కూడా పెరిగిపోతోంది. ఇది వరకు నగరాలు, పెద్ద పట్టణాలకే పరిమితమైన కార్పొరేట్ పాఠశాలలు చిన్న పట్టణాల్లోనూ విద్యా సంస్థలను ప్రారంభిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఇటీవలి కాలంలో వీటి సంఖ్య మరింత పెరిగింది. నాణ్యమైన విద్య, సకల సౌకర్యాలను సాకుగా చూపుతూ విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. ట్యూషన్ ఫీజు, అడ్మిన్ ఫీజు ఇతరాత్ర వాటి పేరుతో రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత ప్రవేశాలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ ఇప్పుడే ప్రవేశాల పేరిట బోర్డులు పెట్టేశాయి. కొన్ని పాఠశాలలైతే అప్పుడే ప్రవేశాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరికొన్ని పాఠశాలల సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ విద్యార్థుల పేర్లను ముందస్తుగానే నమోదు చేసుకుంటున్నట్లు తెలిసింది. ఇది తప్పని తెలిసినా యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి. అడ్డుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ఫీజు నియంత్రణ చట్టం సైతం అమలుకు నోచుకోవడం లేదు.

**సర్కారులో ప్రవేశాలకు గండి..!**

జిల్లాలోని కొన్ని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల ఇష్టారాజ్యం కారణంగా సర్కారు బడుల్లో ప్రవేశాలకు గండిపడే అవకాశం ఉంటుంది. ప్రయివేటు పాఠశాలలు ఇప్పుడే ప్రవేశాలు ప్రారంభించగా.. సర్కారు బడులు మాత్రం విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత బడిబాట పేరుతో నూతన ప్రవేశాలు చేపడుతుంటాయి. ఆ సమయంలో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి పిల్లలను చేర్పించే పనిలో నిమగ్నమవుతుంటారు. కానీ అప్పటికే ప్రయివేటు పాఠశాలలు విద్యార్థులను వారి బడుల్లో చేర్పించే పని చేపట్టడంతో సర్కారు బడుల్లో చేరేందుకు విద్యార్థులు దొరకని పరిస్థితి ఉంటుంది. ఫలితంగా సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే కారణంతో రేషనలైజేషన్ పేరిట బడుల మూసివేతకు ప్రయత్నిస్తుంటాయి. దీంతో ఇప్పటికే అనేక మారుమూల పల్లెల్లో పాఠశాలలు లేని పరిస్థితి కనిపిస్తోంది. భవిష్యత్తులో ఉపాధ్యాయుల నియామకాలపైనా ప్రభావం పడే అవకాశం ఉంటుందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అడ్మిషన్ల పేరుతో దోపిడీని అరికట్టాలి : పూసం సచిన్, టీఏవీఎస్, రాష్ట్ర అధ్యక్షుడు**

వివిధ రకాల పేర్లతో కొన్ని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వేల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ప్రవేశాలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమైనా పట్టించుకోకపోవడం శోచనీయం. విద్యాశాఖ అధికారులు దృష్టిసారించి ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయాలి.

## దుండగులపై చర్యలు తీసుకోవాలి

**బెజ్జూర్ :** మండలంలోని అందుగుగూడ గ్రామంలో శివమల్లన్న గుట్టపై ఉన్న పురాతన దేవాలయాన్ని దుండగులు ధ్వంసం చేసి నిప్పంటించినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని బీజేపీ నాయకుడు పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. శుక్రవారం శివమల్లన్న గుట్టను బీజేపీ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా హరీష్‌బాబు మాట్లాడుతూ శివలింగం, నాగదేవత ఇతర విగ్రహాలను ధ్వంసం చేయడం, నిప్పంటించడం దారుణమన్నారు. పురాతన దేవాలయాల మీద దాడి జరుగుతున్న పోలీసు యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. పోలీసులు మతిస్థిమితం లేని వ్యక్తిని దోషిగా చూపి తమ వైఫల్యాన్ని కప్పి పుచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పథకం ప్రకారం ముఠా హిందూ పురాతన దేవాలయాలను ధ్వంసం చేయడంపై సమగ్ర విచారణ జరిపి దోషులను పట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి, ఎంపీటీసీ దహగామ శంకరమ్మ, సర్పంచ్ చాకటి విజయ్, బీజేపీ నాయకులు గట్టు తిరుపతిగౌడ్, కొప్పుల దిలీప్, పప్పుల మహేందర్, సామెర మహేందర్, కొడప శ్రీనివాస్, జలపతి, నైతం చంద్రయ్య, కొమురం శ్రీనివాస్, నైతం శంకర్, సంతోష్, సురేష్, మడావి రాజేశ్వర్, కొడప దుర్గయ్య, తొర్రం శ్రీనివాస్, మడె వెంకటేశ్, ఓం ప్రకాష్, తలండి బాలాజీ, దుర్వ సంతోష్ పాల్గొన్నారు.



## రైతుల కష్టాలు పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

- సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
- రైతుల నిరవధిక దీక్ష విరమణ



నవతెలంగాణ- మంచిర్యాలటౌన్

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం ఎదుర్కొంటున్న కష్టాలను పట్టించుకోవడం లేదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. జిల్లా కేంద్రంలో రైతుల కష్టాలపై చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష సందర్భంగా పోలీసు అరెస్టు చేసిన నాయకులను గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన పరామర్శించారు. నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అనంతరం బట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతుల హక్కులను ప్రభుత్వం కాలరాస్తోందని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 30 వేల ఎకరాలకు సాగు నీరందించాలని గూడెం ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నాసిరకం పనులు చేయడం వల్లనే రైతులకు కష్టాలు తప్పడం లేదని తెలిపారు. 3 టీఎంసీల నీళ్లను రెండు మోటార్ల ద్వారా ఇవ్వాల్సి ఉండగా మోటార్ల రిపేర్లు, పైపులు పగిలి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులకు అండగా కాంగ్రెస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, రాష్ట్ర, జిల్లా నాయకులు చెట్ల సత్యనారాయణ, కొండ చంద్రశేఖర్, తూముల నరేష్, పెంట రజిత, మాజీద్, పూదరి ప్రభాకర్, తిరుపతి, రాజమౌళి పాల్గొన్నారు.

## శనగ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నార్నూర్

రైతులు శనగ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5335 ఉందని పేర్కొన్నారు. రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు తీసుకొచ్చి శనగలు అమ్ముకోవాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడే, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావ్, సర్పంచ్ గజానంద్ నాయక్, ఏఓ రమేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ కాంతారావ్ దుర్గే, నాయకులు జాదవ్ రెడ్డి, ఖాసీం, సభ్యులు సురేష్ కేంద్రే పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ అర్బన్ :** శనగ కొనుగోళ్లను ఎమ్మెల్యే జోగు రామన్న శుక్రవారం ప్రారంభించారు. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో తూకాలకు ప్రత్యేక పూజలు చేశారు. శనగ అమ్మకాలకు వచ్చిన తొలి రైతును శాలువాలతో సత్కరించారు. మార్క్‌ఫెడ్ అధ్వర్యంలో కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభం కాగా క్వింటాల్‌కు రూ. 5,335 మద్దతు ధర కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామన్న మాట్లాడుతూ 1.52లక్షల ఎకరాల్లో దాదాపు 8 లక్షల క్వింటాళ్ల శనగ పంట పండినట్టు అంచనా వేశారని పేర్కొన్నారు. ఇందులో కేవలం 25 శాతం మాత్రమే కొనుగోలు చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చిందని, మిగిలిన 75 శాతం పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయనుందని స్పష్టం చేశారు. కేంద్రం అనేక రైతు సంక్షేమ పథకాలకు స్వస్తి పలికిందన్నారు. తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సీసీఐకి కేవలం లక్ష రూపాయల బడ్జెట్‌ను కేటాయించడం రైతుల పట్ల బీజేపీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

## విద్యార్థులకు స్టీల్ గ్లాసులు పంపిణీ



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని చెడ్వాయి, ధరోగపెల్లి, గుంట్లపేట్, అగర్‌గూడ, గుండెపెల్లి, జిల్లెడ గ్రామాల పాఠశాలల విద్యార్థులకు కాగజ్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన వ్యాపారస్తుడు పాలెపు మురళీధర్, కమల్ కిషోర్ బంగ్, గణపురం ప్రకాష్, గడ్డం శ్రీనివాస్, తూడూరి విజయ్‌కుమార్‌తో కలిసి 600 స్టీల్ గ్లాసులు, రెండు పాఠశాలల్లో గంజులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి పాఠశాలలో రాగిజావ పంపిణీ చేస్తుండగా విద్యార్థుల సౌకర్యార్థం గ్లాసులను అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని పార్వతిపేట గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఆరుగురిని అదుపులోకి తీసుకొని రూ.15,200 నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. రాంటెంకి ఈశ్వర్(కొత్మీర్), గొమాస శ్రీనివాస్(ఐనం), బొడ్డు తిరుపతి(చిన్నఐనం), కోల లచ్చయ్య(దేవాజీగూడ), మహమ్మద్ షబీర్(బీబ్రా), నానాజీ(ఐనం)పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పేర్కొన్నారు. ఎవరైన పేకాట, కోడిపందాలు ఆడినట్టయితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-కౌటాల

మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో పీటీఆర్, వీసీడీ, ఎల్‌పీ బ్రేకర్ల మరమ్మత్తుల పనులు చేయనున్నందున శనివారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటలకు వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏఈ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్



మండలంలోని చాంద(టి) జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వంటతీరును, వాడే సరుకులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచన చేశారు.అదేవిధంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాలను పరిక్షించారు. ప్రత్యేక తరగతుల గురించి ఆరా తీశారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఫలితాలు రావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, సెక్టోరల్ అధికారి నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.శశికళ, సీసీ రాజేశ్వర్ పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

**ఖానాపూర్ :** ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్ అన్నారు. శుక్రవారం ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంపికైన 4వందల డబుల్ బెడ్ రూమ్‌లతో పాటు అర్హులైన లబ్ధిదారులకు మరో 2వందల డబుల్ బెడ్ రూమ్‌లు ప్రొసీడింగ్‌తో సహా అందజేస్తామని అన్నారు. 2వందల ఇండ్లు నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. గురువారం జరిగిన లక్కీడ్రాలో అర్హులుగా గుర్తింపు పొందిన అనర్హులను గుర్తించి, త్వరలో వారిని జాబితా నుంచి తొలగిస్తామని అన్నారు. వారి స్థానాల్లో అర్హులకు అందజేస్తామని అన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రతి పేద కుటుంబానికి బాసటగా ఉండి నిరుపేదలందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్దుల్ ఖలీల్ కావలి సంతోష్, జన్నారపు శంకర్, పరిమి సురేష్, శ్రావణ్, శ్రీనివాస్, పుప్పాల శంకర్ ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ తీరుపై నిరసనలు

● పలు చోట్ల రోడ్డుపై వంటావార్పు ● పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌అర్బన్

గ్యాస్ ధరలను తరచూ పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు వంటావార్పు చేస్తు నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లో ఏర్పాటు చేసిన మహా ధర్నాలో ఎమ్మెల్యే జోగు రామన్న, మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డుపైనే వంట చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరకుల ధరలను నూటికి నూరు శాతం పెంచి పేదల నడ్డి విరుస్తోందని అన్నారు. రహదారిపై బైటాయించి, బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ప్రజాభీష్టంతో పట్టింపు లేకుండా కేంద్రం ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. నిత్యావసర సరకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను భారీగా పెంచిన బీజేపీకి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. ఓట్ల కోసం వచ్చే బీజేపీ నాయకులను ఈ విషయాలపై ప్రశ్నించాల్సిన అవసరముందని సూచించారు. బీజేపీ కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ము కాస్తూ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. పేద, మధ్య తరగతి ప్రజానీకం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. బీజేపీ మాత్రం అందుకు వ్యతిరేకంగా ప్రజలపై పెను భారం మోపుతోందని ఆక్షేపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడమే కాకుండా భారీగా ధరలను పెంచుతోందని అన్నారు. గ్యాస్‌తో పాటు నిత్యావసర సరకుల ధరలు సైతం ఆకాశాన్ని తాకుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అలాల్ అజయ్, అశ్రాఫ్, బండారి సతీష్, పట్టణ మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు స్వరూప రాణి, బొడగం మమత, కస్తాల ప్రేమల, నాయకులు వేణుయాదవ్, అశోక్‌స్వామి, రోకండ్ల రమేష్, మెట్టు ప్రహ్లాద్, ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**ఖానాపూర్ :** పెరిగిన గ్యాస్, డీజిల్ ధరలపై మహిళలు, బీఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యే రేఖా నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖానాపూర్ పట్టణంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుపై కట్టెల పొయ్యి ఏర్పాటు చేసి వంట వార్పు నిర్వహించారు. ప్రధాని మోడీ డౌన్‌డౌన్ అంటూ కేంద్రప్రభుత్వ విధానాలు నశించాలి, పెరిగిన గ్యాస్, డీజిల్ ధరలు తగ్గించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ మాట్లాడుతూ ప్రధాని మోడీపై తిరుగుబావుటాకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. అటు పెట్రోలు, డీజిలు, గ్యాస్ ధరలు రోజురోజుకు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇల్లు గడవని పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ధరలు నియంత్రించే వరకు కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబావుట ఎగురవేయాలని అన్నారు. ఇప్పటికైనా ధరలను తగ్గించకపోతే ప్రజలే ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఖాళీ గ్యాస్ బుడ్డిని ప్రదర్శించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, వైస్ చైర్మెన్ అబ్దుల్ ఖలీల్, పుప్పాల శంకర్, జన్నారపు శంకర్, కావలి సంతోష్, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

**తాంసి :** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై సిలిండర్లను పెట్టి శుక్రవారం తాంసి భీంపూర్ మండల కేంద్రాల్లో ఎంపీపీ, జెడ్పీటీసీ, బీఆర్ఎస్ శ్రేణులు మహిళలతో కలిసి బీజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకులతో పాటు వంట గ్యాస్ సిలిండర్ల ధరలను అధికంగా పెంచారు. పేదలకు గ్యాస్ సిలిండర్లను ఉజ్వల పథకంలో ఉచితంగా అందించి, అలవాటు చేసి ఇప్పుడు రోజు రోజుకు ధరలు పెంచి, పేద కుటుంబాల నడ్డి విరిచే విధంగా బీజేపీ ప్రభుత్వం చేస్తోందని అన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాల డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నాప్రభసంతోష్, కన్వీనర్ నాగయ్య, అరుణ్ కుమార్, నాయకులు అనిల్, లింబాజి, కృష్ణకాంత్‌రెడ్డి, మహేష్, పరమేష్, గజనన్, సంతోష్ ఉన్నారు.

**ఉట్నూర్ :** నిత్యవసర ధరలు పెరగడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజానికానికి కేంద్రం ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి ప్రజల నడ్డీ విరుస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కందుకూరి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకే కేంద్ర ప్రభుత్వం అన్ని ధరలను పెంచడం వల్ల ప్రజల జీవనానికి, నానా తిప్పలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన ధరలు తగ్గించాల్సిందిపోయి వంట, డోమెస్టిక్ గ్యాస్ ధరలను పెంచడం వల్ల మరింత ఇబ్బందులు పడుతున్నరని పేర్కొన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మెన్ సామ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎస్.సీతారాం, రైతుబంధు మండల అధ్యక్షులు అహ్మద్ అజీమొద్దీన్, జిల్లా రైతు కమిటీ సభ్యులు కామెరి పోశన్న, మండల మాజీ అధ్యక్షులు సింగారే భరత్, మండల నాయకులు కాటం రమేష్, జవ్వాద్ అన్సారి, బల్వంత్, మహిళ కార్యకర్తలు శారద పాల్గొన్నారు.



ఆదిలాబాద్ అర్బన్‌లో...

వంట చేస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న



ఖానాపూర్‌లో..

**ఖానాపూర్ :** పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బాణావత్ గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పేదోడి నడ్డి విరుస్తూ నిత్యావసర ధరలను అమాంతం పెంచుకుంటూ వస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా పెంచిన గ్యాస్ ధరలతో రూ.1200 సిలెండర్ ధర చేరుకుందని, ఇప్పటికే పెంచిన ధరలతో పేదోడు అల్లాడి పోతుంటే ధరలను దించాల్సింది పోయి డొమెస్టిక్ సిలెండర్‌పై రూ.50 కమర్షియల్ సిలెండర్‌పై రూ.350 పెంచడం అమానుషమ అన్నారు. బీజేపీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో రూ.400 సిలెండర్ ధరను రూ.1300 వరకు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై భారం మోపిందని ధరలు తగ్గించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం ఖానాపూర్ మండల అధ్యక్షుడు అశోక్, షమీ పాల్గొన్నారు.

**బాసర :** గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించేవరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని మండల కన్వీనర్ కొర్వా శ్యామ్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో భైంసా, నిజామాబాద్ రహదారిపై శివాజీచౌక్ వద్ద ఆందోళన నిర్వహించారు. గ్యాస్ సిలిండర్లను రహదారిపై ఉంచి గంటపాటు చేసిన రాస్తారోకోతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. రూ.4వందల గ్యాస్ సిలిండర్ ధరను విడుతల వారీగా రూ.12వందల వరకు పెంచిన ఘనత మోడీ సర్కార్‌కే దక్కుతుందని సర్పంచ్ లక్ష్మణ్‌రావు అన్నారు. సామాన్య పేద ప్రజలపై భారం మోపడంతో మహిళలు మోడీ సర్కార్‌పై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని వదిలిపెట్టారు. కార్యక్రమంలో బీదరెల్లి పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్ గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఓని నర్సింగ్‌రావు, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ రామారావు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దేవేందర్, జ్ఞాని పటేల్, మల్లయ్య యాదవ్, ఫసీ పాల్గొన్నారు.

**తలమడుగు :** కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచి పేదల జీవితాలతో ఆడుకుంటుదని బీఆర్ఎస్ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని సుంకిడి గ్రామంలో పెంచిన ధరలకు నిరసనగా జాతీయ రహదారిపై ఖాళీ సిలిండర్లతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ అధిక ధరలు పెంచడంతో సామాన్య ప్రజలపై అధిక భారం పడుతుందని, ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ధరలు తగ్గిస్తామంటూ తీరా గెలిచినప్పటి నుంచి విడతల వారిగా ధరలు పెంచుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ప్రభుత్వంపై ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేష్, మాజీ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, డోర్లి సర్పంచ్ గోవింద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నారాయణ, గంగారెడ్డి పాల్గొన్నారు.

**లక్ష్మణచాంద :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణి అవలంభించడం సరి కాదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. పేద ప్రజల పాలిట బీజేపీ ప్రభుత్వం శాపంగా మారిందని విమర్శించారు. పెరిగిన ధరలతో సామాన్యుని జీవితం దుర్భరంగా మారుతుందని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కేశం లక్ష్మి రమేష్, శాతం గంగారాం, సంగం వెంకట్ రాజ్, కల్లెడ భూమన్న, సిరాజ్, పడిగెల సురేష్, గాడ్‌చాంద ప్రభాకర్, బిట్లింగ్ నారాయణ, కంకల్ల గోవర్ధన్, సమ్మెట రవి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**లోకేశ్వరం :** పెరిగి భారంగా మారుతుందని వెంటనే బీజేపీ ప్రభుత్వం ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, లోకేశ్వరం బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



తాంసిలో..



లక్ష్మణచాందలో..



తలమడుగులో..



ఉట్నూర్‌లో..

## ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● ఆదిలాబాద్ కలెక్టర్ రాహుల్‌రాజ్ పీఎస్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణ ప్రజలు తమ ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. శుక్రవారం ఉదయం పట్టణంలోని వార్డ్ నంబర్ 19, 20, 21, 22, 23, 24లలో పారిశుధ్య కార్యక్రమాల పనితీరును ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాధుల నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కాలువలలో మురికి నీరు నిలువకుండ ప్రతి రోజు చెత్త, తదితర వ్యర్థాలను తొలగించాలని అన్నారు. కాలనీ ప్రధాన కూడళ్లలోని రోడ్లపై ఉన్న ఇసుకను తొలగించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. నాలాలలో చెత్త వేయకుండా గృహ, వ్యాపార సముదాయాల యజమానులకు తెలియజేయాలని అన్నారు. లేని పక్షంలో విధిగా అపరాధ రుసుము విధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కాలువల్లో మురికి నీరు నిల్వ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. ప్రతి నాలాలో నీరు ప్రవహించే విధంగా శుభ్రపరచాలని అన్నారు. గాంధీ నగర్, భాగ్యనగర్‌లలో రోడ్లపై మిషన్ భగీరథ నీరు లీకేజీలు గుర్తించడం జరిగిందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. అలాగే విరిగిపోయిన స్లాబ్‌లకు సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు. హమాలివాడలోని కమ్యూనిటీ మరుగుదొడ్లను కాలనీ వాసులందరూ వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. పట్టణ శివారులోని వైకుంఠ ధామాన్ని పరిశీలించి పచ్చదనం పెంపునకు మొక్కలు నాటాలని అన్నారు. అలాగే నీటి వసతి కల్పించాలన్నారు. భాగ్యనగర్ అర్బన్ పార్క్‌ను పరిశీలించి, ఆహ్లాదకర వాతావరణం పెంపొందేలా పచ్చదనానికి విరివిగా మొక్కలు నాటాలని, చిన్నారులకు, వయోవృద్ధులకు అవసరమైన పరికరాలను అమర్చాలన్నారు. గాంధీనగర్, ఇంద్రనగర్, హమాలివాడ, భాగ్యనగర్, తాటిగూడ కాలనీలలో పర్యటన సందర్భంలో ఆయా కాలనీల ప్రజలు పారిశుధ్యం, తాగునీరు, తదితర సమస్యలను కలెక్టర్‌కు విన్నవించగా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శైలజ, సానిటరీ నరేందర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

● గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రావుత్ మనోహర్



నవతెలంగాణ-బేల

మండలంలోని సబ్ మార్కెట్ యార్డ్‌లో శుక్రవారం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో శనగ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రావుత్ మనోహర్, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గోడం వర్ష ప్రారంభించారు. ముందుగా కాంటాకు పూజలు చేసి, అమ్మకం కోసం వచ్చిన రైతును సన్మానించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. శనగ పంట ప్రయివేట్ మార్కెట్‌లో ఉన్న ధర కంటే దాదాపు వెయ్యి రూపాయలు అధికంగా రూ.5,335 చెల్లించి, ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరుకునే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు జక్కుల మధుకర్, పీఏసీఎస్ బేల, డోప్టాల చైర్మెన్‌లు పారట్కర్ బాల్‌చందర్, భేదొడ్కర్ జితేందర్, బీఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రె, దేవన్న, తేజరావ్ మస్కె, సునీల్ గోడం, సర్పంచ్‌లు వట్టిపెల్లి ఇంద్రశేఖర్, విపిన్ ఖోడే, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగుల ఉపకరణాలకు శిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లాలోని అంధుల, బధిరుల, శారీరక దివ్యాంగులకు అవసరమయ్యే సహాయ ఉపకరణములకై ఎంపిక శిబిరం ఈనెల 4న ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ గజిటెడ్ నెంబర్ వన్ హైస్కూల్‌లో ప్రత్యేక గుర్తింపు శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి మిల్కా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల దివ్యాంగులు వారి సదరం ధృవీకరణ పత్రంతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డ్ ఆధార్ కార్డుతో పాస్‌పోర్ట్ సైజ్ (3) తీసుకురావాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మూడు గంటల వరకు శిబిరం ఉంటుందని తెలియజేశారు.

## కుక్కల దాడిలో ఎంపీపీ భర్తకు గాయాలు

నవతెలంగాణ-బాసర



మండల పరిధిలోని బిద్రెల్లి గ్రామంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గురువారం రాత్రి మండల ఎంపీపీ భర్త విశ్వనాథ్ పటేల్ కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో తీవ్ర గాయాల పాలయ్యాడు. దీంతో అతన్ని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. గురువారం రాత్రి ఇంటి బయట వాకింగ్ చేస్తుండగా వెనుక నుండి వచ్చిన కుక్క ఆయన కాలిని గాయపరిచింది. గమనించిన బంధువులు వేంటనే ఎంపీపీ భర్త విశ్వనాథ్‌ను నిజామాబాద్ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించి, చికిత్స నిర్వహించారు. ప్రమాదం ఏమీ లేదని వైద్యులు పేర్కొన్నారు.

## సఖి కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సఖి కేంద్రం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు డిజిట్ ఆల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ జండర్ ఈక్వాలిటీ అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ మేరకు సఖి కేంద్రం అడ్మినిస్ట్రేషన్ సరస్వతి మాట్లాడుతూ సఖి ద్వారా కల్పిస్తున్న ఐదు రకాల సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం లీగల్ కౌన్సిలర్ సంఘమిత్ర, మంజుల ఉన్నారు.

## కాలనీ సంఘం వేధింపులకు దంపతుల ఆత్మహత్యా యత్నం

నవతెలంగాణ-నిర్మల్

కాలనీ సంఘం వేధింపులకు దంపతుల ఆత్మహత్యా యత్నం చేసుకున్న సంఘటన శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచర్ల లక్ష్మి, చంద్రశేఖర్ దంపతులు జిల్లా కేంద్రంలోని బెస్తర్ పేటలో నివాసం ఉంటున్నారు. అయితే కొన్ని రోజుల క్రితం వారికి ఉన్న స్థలంలో వ్యాపార సముదాయాలు నిర్మించారు. నిర్మించిన స్థలంలో కాలనీకి సంబంధించిన కొంత స్థలం ఉందని, దానికి పరిహారంగా రూ.5 లక్షలు చెల్లించాలని కాలనీ సంఘం సభ్యులు నిర్ణయించారు. చంద్రశేఖర్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు. కాగా పలు మార్లు ఒప్పందం ప్రకారం రూ.5 చెల్లించాలని వేదించారు. స్తోమత లేక ఎటుతోచని పరిస్థితిలో ముందుగా భర్త చంద్రశేఖర్ పురుగులమందు తాగగా, తర్వాత అతని భార్య లక్ష్మీ పురుగులమందు తాగారు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితులను మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పరామర్శించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ జీవన్‌రెడ్డి తెలిపారు. కారకులైన వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

నవతెలంగాణ-అదిలాబాద్‌రూరల్



మండలంలోని లింగుగూడ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం రూ.10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు వైస్‌ఎంపీపీ కుమ్ర జంగు భూమిపూజ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అభివృద్ధి చేస్తోందని అన్నారు. గిరిజన గ్రామాలలో సీసీ రోడ్లు, మురికి కాల్వలు నిర్మాణం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిడాం లక్ష్మణ్, సహకార సంఘం డైరెక్టర్ మరప రామచందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ నిర్వీర్యానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర

● గ్రాట్యూటీ చట్టం అమలు చేసి, మెనూ చార్జీలు పెంచాలి

నవతెలంగాణ-నిర్మల్



కేంద్ర బడ్జెట్‌లో నిధులు కోత పెట్టి బీజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్‌ను బలహీన పరుస్తుందని, ఐసీడీఎస్ రక్షణ కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ అన్నారు. శుక్రవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 36 గంటల సమ్మెలో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదలకు పోషక ఆహారాన్ని దూరం చేస్తుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో నిధులు కోత పెట్టి ఐసీడీఎస్‌ను ప్రయివేట్ సంస్థకు అప్పగించే కుట్ర చేస్తోందని అన్నారు. ఈ చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రక్తహీనత, శిశు మరణాల రేటును పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ పాత్ర కీలకమైందని అన్నారు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంగన్‌వాడీ సేవలను గుర్తించినా కానీ, కేంద్ర ప్రభుత్వం మాత్రం శ్రమను గుర్తించడం లేదని విమర్శించారు. అంగన్‌వాడీల శ్రమదోపిడి చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించటం ద్వారా మాత్రమే ఐసీడీఎస్ రక్షణ నిలుస్తుందని అన్నారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలన్నారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరల వల్ల ప్రతి అంగన్‌వాడీ టీచర్, హెల్పర్‌కు ప్రతి సిలిండర్‌పై రూ.500 భారం పడుతుందని అన్నారు. ఈ ఆర్థిక భారాన్ని తగ్గించాలన్నారు. లేదా గ్యాస్‌ను ప్రభుత్వమే నేరుగా అందజేయాలని కోరారు. ఆరోగ్య లక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని, మే నెల మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాగా ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బహుజన సమాజ్ పార్టీ మహిళా జిల్లా కన్వీనర్ ఎస్ కే.లక్ష్మీ సీపీఐ, ఐఎఫ్‌టీయూ, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసి, ఏఐటీయూసీతో పాటు పలు సంఘాలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఏ.రాజమణి, జిల్లా కార్యదర్శి లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు శైలజ, స్వర్ణలత, బాగ్యాలక్ష్మీ, సునీత, గంగామణి, డాకురి రాజమణి, దుర్గం వందన, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
www.navatelangana.com
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శనివారం 04 మార్చి 2023


## మహిళా దినోత్సవంలో పాల్గొనాలి

నవతెలంగాణ-నస్పూర్

మార్చ్ 8వ తేదీన ప్రగతి స్టేడియంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళ దినోత్సవానికి సభ్యులందరు తప్పని సరిగా హాజరు కావాలని సేవ అధ్యక్షురాలు రాధ కుమారి కోరారు. శుక్రవారం సేవ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి స్టేడియంలోని సీఈఆర్ క్లబ్‌లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉదయం 9:30 గంటలకు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న మహిళలందరూ ఈ వేడుకలలో పాల్గొనాలన్నారు. ఈ వేడుకలలో శ్రీరాంపూర్ ఏరియాలోని మహిళలచే నత్య ప్రదర్శన, ఉత్తమ సేవలందించిన మహిళలకు సన్మానం, అలాగే వివిధ క్రీడాంశాలలో గెలుపొందిన మహిళలకు బహుమతుల అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సేవ సెక్రటరీ కొట్టే జ్యోతి, బండ శారద, తిరుమల పాల్గొన్నారు.

## ప్రమాదవ శాత్తు చెరువులో పడి కాపరి మృతి

నవతెలంగాణ-భీమారం



ప్రమాదవ శాత్తు చెరువులో పడి గేదెల కాపరి మృతి చెందిన ఘటన గొల్లవాగు ప్రాజెక్ట్ సమీపంలో శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానిక ఎస్సై బి.సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని కొత్తగూడానికి చెందిన కోలకాని రోషయ్య (62) గేదెల కాపరిగా పనిచేస్తుండేవాడు. గురువారం ఉదయం దినచర్యలో భాగంగా రోజు లాగే గ్రామంలోని గేదెలను తోలుకొని స్థానిక గొల్లవాగు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతానికి వెళ్ళాడు. ఈ క్రమంలో చెరువులో స్నానానికి వెళ్ళి ప్రమాదవ శాత్తు చెరువులో పడి మృతి చెందాడు. ఈ మేరకు భార్య లక్ష్మి పిర్యాధుమేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

## ఐదు కొత్త గనులతో 134 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

- వార్షిక లక్ష్యంగా 750 లక్షల టన్నులు
- సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్

నవతెలంగాణ-జైపూర్

2023-24 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రారంభించనున్న కొత్త గనుల ద్వార 134 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికాబద్దంగా ముందుకు సాగాలని సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ తెలిపారు. అదేవిధంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సింగరేణి డైరెక్టర్లు, ఏరియా మేనేజర్లతో సుధీర్ఘంగా సమీక్షించారు. వచ్చే ఏడాది ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాకు నుండి కనీసం 60 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని, కొత్తగూడెం వీకే ఓసీ నుండి 30 లక్షల టన్నులు, బెల్లంపల్లి ఏరియాలోని గోలేటీ ఓసీ నుండి 4 లక్షల టన్నులు, ఇల్లందులోని జీకే ఓసీ నుండి 10 లక్షల టన్నులు, రామగుండం కోల్‌మైన్స్ నుండి 30 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించాలనే లక్ష్యాలను నిర్దేషించారు. ఈ కొత్త గనుల్లో కొన్నింటికి ఇప్పటికే పూర్తిస్థాయి అనుమతులు లభించాయని, మిగిలిన గనులకు సంబంధించిన అన్ని అనుమతులను సత్వరమే సాధించాలని ఆదేశించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న ఎంవీకే ఓపన్ కాస్ట్, తాడిచర్ల-2 తదితర గనుల అనుమతులకు కూడా ఇప్పటి నుండే ప్రయత్నాలు ప్రారంభించాలని సూచించారు.

## భూపాలపల్లిలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 5న భూపాలపల్లిలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎండి అక్బర్ అలీ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్‌కేసీహెచ్‌పీ గనిపై ఏఐటీయూసీపిట్ సెక్రటరీ సంజీవ్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్బర్ అలీ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ వేతనాలు, సమాన పనికి సమాన వేతనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఓసీలలో 100 శాతం ఉద్యోగాలు కల్పించాలని వారికి ఈఎస్ఐ హాస్పిటల్ సౌకార్యం కల్పించి, కాళిగా ఉన్న సింగరేణి క్వార్టర్స్‌లను కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని కోరారు. భూపాలపల్లిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై జరిగే ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం సహాయ కార్యదర్శి ఇప్పకాయల లింగయ్య, పిట్ సహాయ కార్యదర్శి హరిరమకృష్ణ, స్వామి, కోలా కృష్ణమోహన్, మోగిలి, వనిత పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం : టీబీజీకేఎస్

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ సంఘం కృషి చేస్తోందని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు మెడిపెల్లి సంపత్ అన్నారు. కేకే 1గనిపై శుక్రవారం ఆయన టీబీజీకేఎస్ నాయకులు కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గని కార్మికులు కేకే-1గని మూతపడుతుందని కార్మికులందరం ఎక్కడికి వెళ్లాలని, ప్రమోషన్ లిస్టుకు దగ్గరగా ఉన్నామని వేరే వేరే గనులకు బదిలీ అయితే మా పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇదే ఏరియాలో ఉంచి మీ ప్రమోషన్లు మీకు ఇప్పిస్తామని సింగరేణి కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో రివిజన్ సెక్రెటరీ, ఓ రాజశేఖర్, శంకర్రావు, వై.పవన్ కుమార్, కేకే వన్ ఫీట్ సెక్రటరీ పెండ్లిరాజిరెడ్డి, ఏరియా నాయకులు ఈశ్వర్, పోలుసంపత్, రాహుల్ రామ్ చరణ్, ఓవర్ మాన్ పచ్చనూరి రాజనర్సు, తోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గూడ అంజన్న యాదిలో మహా సభ పోస్టర్ల ఆవిష్కరణ



నవతెలంగాణ-జన్నారం

గూడ అంజన్న యాదిలో మహాసభ పోస్టర్లను శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కళిందర్ ఖాన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలోని రెండవ గ్రౌండ్‌లో మార్చ్ 5వ తేదీన కవి, రచయిత గూడ అంజన్న, సీపీఐ ప్రజా సంఘం తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలపునిచ్చారు. బెల్లంపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న బారీ బహిరంగ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ, యుద్ధ నౌక గద్దర్, కళాకారులు వందేమాతరం శ్రీనివాస్, విప్లవా చిత్రాల హీరో ఆర్.నారాయణమూర్తి, మిట్టపల్లి సురేందర్, రాంబాబు, తెలు విజయ, జయరాజ్, కోదండ రామ్, మందకృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి, మండల కన్వీనర్ మామిడి విజయ్ జిల్లాసమితి సభ్యులు దేవి పోచన్న, మేదరి దేవవరం, అంగన్వాడీ, వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, నాయకులు కేతిరెడ్డి రమణా రెడ్డి పోతు రాజేశ్వరి పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దహెగాం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బండ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని బీబ్రా గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతున్నారని, వారందరి జీవితాల్లో వెలుగు ప్రసాదించడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కార్యక్రమానికి పూనుకున్నారన్నారు. తమ పేర్లను నమోదుచేసుకొని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా కళ్లద్దాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు విజిత, పద్మ, సత్యవతితో పాటు నాయకులు లక్ష్మణ్, వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి సుమలత పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతాం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్ప
- జిల్లా కేంద్రంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నిత్యవసరమైన గ్యాస్ ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు కోనేరు కోనప్ప పునరుద్ఘాటించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మితో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు గ్యాస్ ధరలు పెంచుతూ సామాన్యుని నడ్డి విరుస్తుందన్నారు కార్పొరేట్లకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలతో కలిసి ఎండగడతామన్నారు. 9 సంవత్సరాలలో గ్యాస్ ధర రూ.400 నుండి రూ.1200 కావడం విడ్డూరమన్నారు. పెట్రోల్ ధరలు కూడా ఇష్టం వచ్చినట్లు పెరుగుతున్నాయని దీనితో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పేదవానికి న్యాయం చేసే విధంగా ఉండాలి కానీ బీజేపీ ప్రభుత్వం అడ్డగోలుగా వ్యవహరిస్తూ సామాన్యునికి ఇబ్బందులు సృష్టిస్తుందన్నారు. మతోన్మాద ముసుగులో ప్రభుత్వాలు నడుపుతూ ప్రజలు ధరల పెరుగుదలపై కనీసం ఆలోచించకుండా చేయడం బీజేపీకే చెల్లుబాటు అయిందన్నారు. వెంటనే గ్యాస్ ధరలు తగ్గించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు జడ్పీటీసీ నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు, జడ్పీటీసీలు రామారావు, సంతోష్, అజయ్, దపదాబాయి పాల్గొన్నారు.

**మంచిర్యాల టౌన్ :** బీజేపీ ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడం సిగ్గుచేటని మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల కష్టాలను గుర్తించకుండా ధరలను పెంచుతుందని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, పార్టీ అధ్యక్షులు పల్లపు తిరుపతి పాల్గొన్నారు.

**జన్నారం :** బీజేపీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి ఎంపీపీ మాదాడి సరోజినీ అన్నారు. శుక్రవారం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలకు నిరసనగా మండల కేంద్రంలోని ఏఆర్ఎస్ కళాశాల ముందు ప్రధాన రహదారిపై ఖాళీ సిలిండర్లతో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీపతి పద్మ బుచ్చన్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్ కుమార్, మండలకో ఆప్షన్ సభ్యులు మున్వార్ అలీ ఖాన్, ఏఎంసీ వైస్ చైర్మన్ గోట్ల రాజేష్ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు సుశీల, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి సిటీ మల భరత్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ రియాజుద్దీన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ముత్యం సతీష్ పాల్గొన్నారు.

**రెబ్బెన :** మండలంలోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గ్యాస్ సిలీండర్‌లతో నిరసన వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి రెబ్బెన మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం మొండివైఖరి విడనాడి పెంచిన గ్యాస్ సిలీండర్‌ల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ కార్నాదం సంజీవ్, వైస్ చైర్మన్ రంగు మహేష్, రెబ్బెన సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్, ఎంపీటీసీ మధునయ్య, నాయకులు అన్నపూర్ణ, అరుణ, శ్రీధర్, అజయ్ జైస్వాల్, దుర్గం రాజేష్, దుర్గం భరద్వాజ్ పాల్గొన్నారు.

**మోడీ దిష్టిబొమ్మ దగ్ధం**

**దహెగాం :** పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు సంతోష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోడీ అచ్చేదిన్ ఆయింగే అంటూనే పేద, మధ్య తరగతి ప్రజలు అధిక ధరలతో సచ్చే రోజులు తీసుకొస్తున్నాడని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి బీజేపీ ప్రభుత్వం గ్యాస్, ముడిచమురు ధరలతో పాటు నిత్యవసర ధరలు పెంచుతూ పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బండ కృష్ణమూర్తి, నాయకులు హైమద్, మధూకర్, పాపయ్య, శెబ్బీర్, దందెరె వెంకన్న, జర్పుల కృష్ణ, ప్రసాద్‌రాజు పాల్గొన్నారు.

**తాండూర్ :** పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా తాండూర్ ఐబీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని చమురు గ్యాస్ ధరలను ప్రభుత్వం ఎడాపెడా పెంచి సామాన్యులకు భారం కలిగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ దత్తు మూర్తి ఎంపీపీ పూసాల ప్రణయ్ కుమార్, జడ్పీటీసీ బానయ్య ఎంపీటీసీలు మొగిలి శంకర్ నాయకులు పాల్గొన్నారు.

**దండేపల్లి :** పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మేదరిపేట బస్టాండ్ వద్ద కాలీ సిలిండర్లు కట్టెల పొయ్యిమీద వంటకాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నడిపల్లి విజిత్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాలన పూర్తిగా ప్రజా వ్యతిరేకంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ, పసక్తి అనిల్ పటేల్, నాయకులు చుంచు శ్రీనివాస్, గురువయ్య, బండారి మల్లేష్, ఆకుల రాజేందర్ పాల్గొన్నారు.

**సీపీఐ(ఐ) ఆధ్వర్యంలో**

**తాండూర్ :** సీపీఐ(ఐ) జిల్లా నాయకుడు తాగం రాజారాం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్సీ కాలనిలో పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు డి.సుమ, సీపీఐ(ఎం) నాయకులు దుర్గం నాన్నయ్య, వేల్పుల శంకర్, మొండయ్య, లక్ష్మి, గుణవతి, గోపిక, శంకరమ్మ పాల్గొన్నారు.

**కాసిపేట :** మండల కేంద్రంలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపుకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. కాసిపేట రహదారిపై గ్యాస్ సిలిండర్లతో ధర్నా నిర్వహించారు. కట్టెల పోయిపై బీఆర్ఎస్ నాయకులు వంట చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె చంద్రయ్య, వైస్ ఎంపీపీ పూస్కూరి విక్రంరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, ఎంపీటీసీలు కొండబత్తుల రాంచందర్, అక్కెపల్లి లక్ష్మీ, చంద్రమౌళి పాల్గొన్నారు.

**రామకష్ణాపూర్ :** పెరిగిన గ్యాస్ ధరలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక సుభాష్ నగర్ ఏరియాలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు.



జన్నారంలో..



దహెగాంలో..




తాండూర్‌లో..



మంచిర్యాలలో..

# వేజ్‌బోర్డు వెంటనే అమలుచేయాలి

- టీబీజీకేయస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి డిమాండ్



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి కార్మికులు 11వ వేజ్‌బోర్డును నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం బెల్లంపల్లి ఏరియా ఖైరిగూడ ఓపెన్‌కాస్టులో ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాల పరిమితి ముగిసి 20 నెలలు దాటినప్పటికీ అలవెన్స్‌లపై చర్చించకుండా మినీమం గ్యారెంటీ బెన్‌ఫిట్స్ 19 శాతానికి ఒప్పుకొని కావాలని కాలయాపన చేయడాన్ని ఖండించారు. వేజ్‌బోర్డు అమలుచేస్తున్నప్పటి నుంచే అలవెన్సులు చెల్లిస్తారు. కాబట్టి ఆలస్యం చేయడం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరిగే అవకాశముందన్నారు. వెంటనే అలవెన్సులపై చర్చించి కార్మికులకు మార్చి 2023 నుండే చెల్లించే వేతనంతో 11వ వేతన ఒప్పందాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికులకు ఎనలేని హక్కులను సాధించిపెట్టిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని హక్కుల సాధనకు కృషి చేస్తామన్నారు. జాతీయ సంఘాలు కార్మికులకు కావాల్సిన పెన్షన్, మెడికల్ కార్డులు వేతన ఒప్పందం విషయంలో తప్పుడు ఒప్పందాలు చేసుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పెన్షన్ పెంపుదలకు కృషి చేయాలన్నారు. సీపీఆర్ఎంఎస్ కాసుల విషయంలో రికవరీని తగ్గించి, ఈ సందర్భంగా 15 మంది కార్మికులు టీబీజీకేయస్ యూనియన్‌లో చేరారు. వారికి మిర్యాల రాజిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీబీజీకేయస్ సెంట్రల్ కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకాష్‌రావు, కేంద్ర చర్చల ప్రతినిధి దరావత్ మంగీలాల్, కమిటీ మెంబర్లు చంద్రశేఖర్, కోవిలాల, రవీందర్, మాన్కు సమ్మయ్య, మాజీ ఉపాధ్యక్షుడు నలగొండ సదాశివ్, ఫిట్ కార్యదర్శి కార్నాదం వెంకటేశ్, కార్యదర్శులు భాస్కరచారి పాల్గొన్నారు.

# యాసంగిలో ఆరుతడి పంటలతో అధిక లాభాలు

- వ్యవసాయ శాస్త్రవేత్త డా.రాజేశ్వర్ నాయక్



నవతెలంగాణ-జైపూర్

వరికి బదులుగా యాసంగిలో ఆరుతడి పంటల సాగు లాభసాటిగా ఉంటుందని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజేశ్వర్ నాయక్ సూచించారు. శుక్రవారం మండల పరిధి పౌనూర్ గ్రామ శివారులో సాగు చేసిన వేరు శనగ పంట క్షేత్రాలను ఆయన పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి ప్రదర్శనలో భాగంగా పౌనూర్ గ్రామ పంచాయతీ దొరగారిపల్లి శివారు రైతులతో మాట్లాడుతూ రైతులు ఆరుతడి పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఆరుతడి పంటలతో రెట్టింపు ఆధాయాన్ని పొందడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. దొరగారిపల్లి శివారు రైతులకు పంపిణి చేసిన కదిరి లేపాక్షి రకం వేరు శనగ పంట సాగులో ఇతర వేరు శనగ రకాలతో పోల్చితే దిగుబడి శాతం అదికంగా ఉన్నట్లు రైతులు తమ అనుభవాలను తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎప్పటికప్పుడు సరైన యాజమాన్య పద్ధతులను పాటిస్తూ సమగ్ర ఎరువులు, చీడపీడల యాజమాన్యంతో దిగుబడి శాతం పెంచుకోవడం జరిగిందని రైతులు తమ అనుభవాలను తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి కల్పన మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడినిచ్చే నూనె గింజల రకాలను సాగు చేయడం ద్వార ఆధాయం రెట్టింపు చేసుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా శాస్త్రవేత్తల సూచనలు పాటించడం ద్వార పెట్టుబడులు తగ్గించుకుని, అధిక దుదుబడులు సాధించవచ్చని వ్యసాయా అధికారులు తెలిపారు.

శాస్త్రవేత్తలు సూచించిన మేరకు జిప్సమ్ వాడటం ద్వార గింజ పరిమానం, నాణ్యత పెరిగిందని గ్రామ శివారు రైతు సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు నాగరాజు, సతీష్, చెన్నూర్ వ్యవసాయ సంచాలకులు బాపు, జైపూర్ మండల వ్యవసాయ అధికారి మార్క్‌గ్లాడ్సన్, విస్తరణ అధికారి సువర్ణ, స్థానిక సర్పంచ్ సారయ్య పాల్గొన్నారు.

## రైతుల పంటలు ఎండకుండా చూడాలి

నవతెలంగాణ-జన్నారం

13వ డిస్ట్రిబ్యూటర్ కాల్వ కింద ఉన్న రైతుల పంట పొలాలు ఎండకుండా చూడాలని మందపల్లి రేండ్లగూడ గ్రామ రైతులు ఆ డిస్టిబూటర్ వద్ద శుక్రవారం ఆందోళనకు దిగారు. కడెం ప్రధాన కాలువ నుంచి నీరు వస్తున్నప్పటికీ అధికారులు 13వ డిస్ట్రిబ్యూటరీ కింద ఉన్న ఆయకట్టు రైతుల పొలాలకు అందకుండా చేస్తున్నారన్నారు. దీంతో రైతులు యాసంగిలో వేసుకున్న వారి పంట పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కాల్వ వద్ద రైతులు నిరసన తెలుపుతున్న సందర్భంలో స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారికి నచ్చజెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు అల్లం శివ ఎండి నిజాముద్దీన్ చెన్న మహేష్, ఐలయ్య, రవి, సురేష్, మహేష్, లచ్చన్న, మల్లయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

## మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-రెబ్బెన

భూపాలపల్లిలో ఈ నెల 5న నిర్వహించే సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ యూనియన్ కోలేటి బ్రాంచ్ గౌరవ అధ్యక్షుడు భయ్య మొగిలి పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓపెన్‌కాస్టులో నిర్వహించిన కాంట్రాక్టు వర్కర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభల్లో సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కోలిండియా కార్మికుల మాదిరిగా హైపర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్, సెలవులు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఓసీలో వంద శాతం స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కాంట్రాక్టు కార్మికులకు కార్పొరేట్ వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గోలేటి బ్రాంచ్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు మారం శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శులు జూపాక రాజేష్, దివాకర్, కాంట్రాక్టు కార్మికుల బ్రాంచ్ సహాయ కార్యదర్శి కె.సాగర్‌గౌడ్, నాయకులు కృష్ణమోహన్, పోశం, పర్వతి సాయి పాల్గొన్నారు.

## బ్లాస్టింగ్ విధానాన్ని పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఉపరితల గనిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంలో భాగంగా డ్రోన్ కెమెరా ద్వారా బ్లాస్టింగ్ విధానాన్ని డీఎంఎస్ మైనింగ్ సుప్రియ చక్రభర్తి, డీడీఎంఎస్ మైనింగ్ వెంకన్న, ప్రేమ్ కుమార్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి, బెల్లంపల్లి రీజియస్ సేఫ్టీ జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా సుప్రియ చక్రభర్తి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉపరితల గనులలో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా వలన రక్షణ, బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పరిశీలనకు ఎంతో దోహదం చేస్తాయని, అందులో భాగంగా ప్రయోగాత్మకంగా శ్రీరాంపూర్ ఉపరితలగనిలో ఈరోజు ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో వీటిని విరివిగా వాడడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వి పురుషోత్తమరెడ్డి, ఆర్కే-5,6 గ్రూప్ గనుల ఏజెంట్ ఏవీ రెడ్డి, గని మేనేజర్ సుధీర్, సర్వే అధికారి సంపత్, బ్లాస్టింగ్ ఇన్‌ఛార్జి కమురుద్దీన్ పాల్గొన్నారు.

## సింగరేణి సమస్యలపై సీఎండీకి ఎమ్మెల్యే వినతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నియోజకవర్గంలోని సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై శుక్రవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కు హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఎండీ శ్రీధర్, డైరెక్టర్ బలిరామును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు డీఎంఎఫ్టి నిధులు విడుదల చేయాలని కోరారు. సిఎస్ఆర్ గ్రాండ్ ద్వారా కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేయాలని విన్నవించారు. తిర్యాని మండలం ఉల్లిపిట్ట గ్రామం సమస్యలు పరిష్కరించాలని, అలాగే పునరావాస గ్రామమైన దంతన్ పెల్లిలో వర్షాకాలంలో ఇండ్లలో నీళ్లు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దానిని పరిష్కరించాలన్నారు. గ్రామంలోని భీమయ్యక్ జాతరకు వెళ్లే మార్గంలో ఉన్న వాగుపై ఐరన్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట ఆత్రం గంగారాం, గోపాల్ పాల్గొన్నారు.

## రజకుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

నవతెలంగాణ-నిర్మల్



రజకుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. శుక్రవారం పట్టణ రజక సంఘ కమిటీ సభ్యులతో కలిసి ధర్మసాగర్ చెరువు, మంజులాపూర్ ప్రాంతంలో ధోభిఘాట్ కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అనువైన స్థలంలో ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రజకులకు ఉచిత విద్యుత్‌ను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, మున్సిపల్ కమిషనర్ కమిషనర్ సీవీఎస్ రాజు, ఏఈ హరిభూవన్, కౌన్సిలర్‌లు, రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గుడిసె లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

నవతెలంగాణ-ఖానాపూర్

గుడిసెలేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు సునారికారి రాజేష్ అన్నారు. శుక్రవారం ఖానాపూర్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గూడులేని పేదలకు ఇండ్ల స్థలాలకు అనేక పోరాటాల వల్ల అప్పటి ప్రభుత్వం 110 ఎకరాలు కొనుగోలు చేసిందని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు అనేకసార్లు స్థలాలు కేటాయిస్తామని చెప్పి డబుల్ బెడ్ రూమ్ పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. కానీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లక్కీడ్రాతో నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని అన్నారు. స్వయంగా ఎమ్మెల్యేనే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారని అన్నారు. అధికారుల తప్పును వేలెత్తి చూపారని అన్నారు. అయినప్పటికీ అధికారులు లక్కీడ్రా వేసి ఫైనల్ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. అధికార పార్టీ, అధికారులు ఒక్కటై పేదలకు మోసం చేసినట్టేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి లక్కీడ్రా పద్ధతిని పూర్తిగా రద్దుచేసి మళ్లీ సర్వే నిర్వహించి, అర్హులైన గూడులేని పేదలకు నిజమైన లబ్దిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గోపి నర్సయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు దుర్గం లింగన్న, ఏఐకేఎంఎస్ నాయకులు ప్రసాద్, రేకుల గంగన్న పాల్గొన్నారు.

## మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలి

నవతెలంగాణ-లోకేశ్వరం

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని ముథోల్ ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీమతి అన్నారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు, మహిళలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళా చట్టాలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ సౌజన్య, సూపర్‌వైజర్ లక్ష్మి, సునీత, సురేఖ పాల్గొన్నారు.

## నైతికత, పర్యావరణవిద్య పరీక్షలకు హాజరుకావాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు శనివారం, ఈ నెల6వ తేదీల్లో నిర్వహించనున్న నైతిక విద్య పర్యావరణ పరీక్షలకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో పరీక్ష వివరాలను తెలియజేస్తూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ మొత్తం 47 కళాశాలల్లో ఈ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాళ్లు ముందస్తుగా ప్రశ్నాపత్రాలను డౌన్ లోడ్ చేసుకోవాలని, అన్ని కళాశాలల్లో విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. గైర్హాజరైన విద్యార్థుకు మార్కుల మెమో జారీ చేయబడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం జనరల్ 4369 ఒకేషనల్ 766 మొత్తం 5135 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారన్నారు. ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గం. వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, కళాశాలల ప్రిన్సిపాళ్లు అవార్డు లిస్టులను, ప్రశ్నాపత్రాలను, హాల్ టికెట్లను సకాలంలో డౌన్ లోడ్ చేసుకొని విద్యార్థులకు అన్ని రకాల సూచనలు చేస్తూ తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ పొడగింపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, జిల్లాలో శాంతియుత వాతవరణం నెలకొల్పేందుకు జిల్లా అంతటా ఈ నెల 1 నుంచి 31 వరకు 30 పోలీస్ యాక్ట్ 1861 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పి సురేష్ కుమార్ శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగ్‌లు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదని సూచించారు. నిషేదిత ఆయుధాలు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు, ప్రేలుడు పదార్ధములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుదములను వాడరాదన్నారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లను జనసమూహం పోగు అవుట వంటివి నిషేధం అని, రాళ్ళను జమ చేయుట నిషేధం అని, లౌడ్ స్పీకర్‌లు, డీజేలు వంటివి కూడా ఈ సమయంలో నిషేధం అన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో టీడీపీ ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు గుళ్ళపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని శుక్రవారం 25, 26, 27 వార్డుల్లో ప్రారంభించారు. ఇంటి ఇంటికి వెళ్తూ టీడీపీ చేపట్టిన అభివృద్ధి గురించి కరపత్రాలు పంపిణి చేస్తూ, స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కష్టపడ్డ పార్టీ టీడీపీ అని, పేదవారికి అనేక సంక్షేమ పథకాలు తెచ్చి బడుగులకు బీసీలకు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అన్ని వర్గాల్లో చైతన్యం తెచ్చిన పార్టీ టీడీపీ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గుళ్ళపల్లి లావణ్య, చల్లూరి శంకర్, సత్యనారాయణ, పుష్ప, సిహెచ్.ప్రభాకర్, వై. శ్రీనివాస్ రావు, సంజీవ్, నారాయణ, తిరుపతి పాల్గొన్నారు.



## కంటివెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ- లోకేశ్వరం

మండలంలోని ధర్మోర గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ శారద భాస్కర్‌తో కలిసి ప్రారభించారు. ఈ సందర్భంగా అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన కంటి వెలుగు కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.సందీప్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలి

- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి త్రివేణి
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసేవిదంగా కేంద్ర ప్రభుత్వ అవలంభిస్తున్న విధానాలను తిప్పి కొట్టి ఐసీడీఎస్‌ను రక్షించుకోవాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆర్.త్రివేణి పునరుద్ఘాటించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో నిధులు కోత పెట్టి బీజేపీ ప్రభుత్వం ఐసిడిఎస్ ను బలహీన పరుస్తుందని ఐసిడిఎస్ రక్షణ కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ప్రతిఘటించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేదలకు పోషక ఆహారాన్ని దూరం చేస్తుందని విమర్శించారు. ఐసీడీఎస్‌ను ప్రైవేట్ సంస్థకు అప్పగించే చర్యలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రక్తహీనత, శిశు మరణాల రేటును పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్ పాత్ర కీలకమైందని అన్నారు. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంగన్‌వాడీ సేవలను గుర్తించిన కేంద్రాలను కేంద్ర ప్రభుత్వ మాత్రం గుర్తించడం లేదని విమర్శించారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని నూతన విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఓడెలు, రాజేందర్ జిల్లా నాయకులు కృష్ణమాచారి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి చాపిలే సాయికృష్ణ, రాజేశ్వరి, మల్లేశ్వరి, ఉమదేవి, వజ్రమ్మ, కుమారి, ధనలక్ష్మి, జయమండల్, హేమలత, అంజలి, సత్యకళ పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వంపై సభ్యుల అసహనం

- క్షేత్రస్థాయిలో పని కనిపించకపోవడంపై సభ్యుల ఆగ్రహం
- సమావేశంలో కనిపించని ఎంపీ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా అభివృద్ధికి దశ దిశ చూపెట్టే జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎటువంటి పరిష్కారాలు చూపకుండా కొనసాగడం జిల్లాలో పరిపాటిగా మారింది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వడ్డేపెల్లి గార్డెన్‌లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యుల అసహనం మధ్య మూడో వంతు శాఖలో కూడా సమీక్ష జరపకుండానే ముగిసింది. సభ్యులు అసహనం వ్యక్తం చేస్తూనే చేసేదేమీ లేక మిన్నకుండిపోవడం సమావేశంలో కనిపించింది. వివిధ శాఖల సమీక్షల్లో భాగంగా సభ్యులు అధికారుల సమాధానాలపై అసహనం వ్యక్తం చేశారు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ రహదారులు భవనాల శాఖకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారి పట్టింపులేనితనంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందవెల్లి బ్రిడ్జి ఫైల్ ముందుకు తీసుకెళ్లలేదని, సంబంధిత మంత్రితో మాట్లాడి తాను అనుమతులు తీసుకొచ్చానని తెలిపారు. ఇటువంటి జిల్లా స్థాయి అధికారి ఉండడం తమ దరిద్రం అన్నారు. దయాలసిస్ కేంద్ర పనులు 45 రోజుల క్రితం పూర్తయినప్పటికీ నేటికీ ప్రారంభించలేదని, చిన్నచిన్న పనులు నెపంతో కేంద్ర ప్రారంభాన్ని వాయిదా వేయడం సరైంది కాదన్నారు. ఆసిఫాబాద్ జెడ్పిటిసి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు వేదికలకు సంబంధించి ఐదు లక్షల అదనపు నిధులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించడం, మిషన్ భగీరథ పనితీరుపై భీం పుట్టిన ఊరు రౌట గ్రామానికి రహదారి నిర్మించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెబ్బెన జడ్పిటిసి సంతోష్ మాట్లాడుతూ మండలంలో నేషనల్ హైవే పనుల్లో అసైన్డ్ భూములకు విరాసత్ కాకపోవడంతో వారికి నష్టపరిహారం లేదని, దానిపై సమీక్ష జరిపి సంబంధిత వ్యక్తులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. గంగాపూర్ కేజీబీవీ ఎస్ఓ పనితీరు బాగాలేదని, ఎస్ఓతో పాటు ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కెరమెరి జెడ్పిటిసి ద్రుపతబాయి మాట్లాడుతూ అనార్పల్లి బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని కోరారు. దహేగాం జెడ్పిటిసి రామారావు మాట్లాడుతూ మండల కేంద్రం నుండి అత్తిని రోడ్డు అధ్వానంగా తయారైందని, దానిపై వెంటనే బీటీ వేయాలన్నారు. వాంకిడి జెడ్పిటిసి అజయ్ మాట్లాడుతూ బంబారా ఆశ్రమ పాఠశాలలో 80 మంది విద్యార్థులు డే స్కాలర్ ఉన్నారని, వీరికి అక్కడే భోజనం ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని పీహెచ్‌సీ సీహెచ్‌సీగా మారినప్పటికీ అంబులెన్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సిర్పూర్ జెడ్పిటిసి అరుణ మాట్లాడుతూ మిషన్ భగీరథ ట్యాపులు బిగించకపోవడంతో రోడ్డుపై పైపులు పడేసి ఉంటున్నాయని, వెంటనే నల్లాలు బిగించాలన్నారు. ఆసిఫాబాద్ ఎంపీపీ మల్లికార్జున్ మాట్లాడుతూ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో కొంతమంది నర్సులు ప్రైవేట్ అంబులెన్స్ యజమానులతో కలిసి పేషెంట్స్‌ను మంచిర్యాలకు రిఫర్ చేస్తూ ఒక మాఫియాగా మారారని అన్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తిర్యాణి ఎంపీపీ శ్రీదేవి మాట్లాడుతూ అమీన్ గూడ బ్రిడ్జి పనులు చేపట్టాలన్నారు. రెబ్బెన ఎంపీపీ సౌందర్య మాట్లాడుతూ ఆసుపత్రికి ఉత్తమ ఆస్పత్రి నిధులు వచ్చినప్పటికీ వాటిని ఖర్చు చేయడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదని తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు మాట్లాడుతూ జైనూర్‌లో ఒక డాక్టర్‌ను నియమించాలని, ఏజెన్సీ ఏఎన్ఎం పోస్టులు 33 ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. కౌటాల ఎంపీపీ విశ్వనాథ్ మాట్లాడుతూ శ్మశాన వాటికలు, రైతు వేదికల నిర్మాణాలు పూర్తి చేసినప్పటికీ బిల్లులు రాకపోవడంతో పనిచేసిన వారు తమపై ఒత్తిడి తీసుకొస్తున్నారని తెలిపారు. సర్వసభ్య సమావేశంలో మొత్తం 42 శాఖలకుగాను 8 శాఖలపై మాత్రమే సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ బోర్కాడే హేమంత్ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మొట్టమొదటి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి హాజరయ్యారు. ఎంపీ సోయం బాపురావు ఎన్నికైనప్పట్నుండి ఒక్క సర్వసభ్య సమావేశానికి కూడా హాజరు కాకపోవడంపై ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రం నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండి వాగుపై 2014లో ప్రారంభమైన బ్రిడ్జి నేటికీ పిల్లర్ల స్థాయిలోనే ఆగిపోవడంతో పనులు పూర్తి చేయడానికి తీర్మానించారు.

# పేదల ఉసురుపోసుకుంటున్న బీజేపీ ప్రభుత్వం

నవతెలంగాణ-నిర్మల్

బీజేపీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల ఉసురుపోసుకుంటోందని సీపీఐ-ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల లక్ష్మీ అన్నారు. గ్యాస్ ధర పెంపుకు నిరసనగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పాలనలో పేదల బతుకులు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులపై భారాలు మోపుతూ బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని మండిపడ్డారు. చాయి అమ్మిన వారు ఈ రోజు దేశాన్ని అమ్ముతున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు బక్కన్న, కార్యదర్శ రామలక్ష్మణ్, ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి మహిమూద్, గఫూర్, రహఫ్‌ఖాన్, భీమక్క, శాంత, పోసాని పాల్గొన్నారు.

**నార్నూర్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని జెడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గాంధీచౌక్ వద్ద నిరసన చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోడ్డు మీద పొయ్యి వెలిగించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పట్నుండి ధరలు పెంచడం తప్ప ఏమీ చేయలేదన్నారు. దేశం ఆస్తులు అమ్మడం తప్ప నరేంద్ర మోడీ చేసిందేమీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, సర్పంచ్ గజానంద్ నాయక్, ప్యాక్స్ ఇన్‌చార్జి చైర్మన్ సురేష్ ఆడే, దుర్గే కాంతారావ్, జీవ వైవిధ్య మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మర్సుకోల తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావ్, నాయకులు మహేందర్, గంగారాం నాయక్, నర్సింగ్ మోరే, సయ్యద్ ఖాసీం, ఫెరోజ్ ఖాన్, రాథోడ్ సుభాష్, శివాజీ, షేక్ అహ్మద్, దాదే అలీ పాల్గొన్నారు.

**జైనూర్ :** కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పేదలకు అన్యాయం చేస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, సిర్పూర్(యు) మండల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తొడసం ధర్మారావు అన్నారు. శుక్రవారం జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ ధరలపై గ్యాస్ సిలిండర్‌లతో ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ప్రధాన మంత్రిగా మోడీ బాధ్యత స్వీకరించినప్పటి నుండి నిత్యావసర వస్తువులతో పాటు గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ లాంటి నిత్యావసర ధరలు పెంచి ప్రజలపై తీవ్రమైన భారం మోపుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జైనూర్ మండల అధ్యక్షుడు ఇంతియాజ్‌లాల, కోఆప్షన్ సభ్యుడు అఫ్రోజ్‌ఖాన్, సర్పంచ్ మెస్రం పార్వతి లక్ష్మణ్, ఎంపీటీసీ బీబీనూర్, నాయకులు అజ్జులాల, మెస్రం అంబాజీ, అబ్దుల్ కబీర్ పాల్గొన్నారు.

**బెజ్జూర్ :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల సామాన్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సకారాం, మండల కోఆప్షన్ సభ్యుడు బశరత్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, సర్పంచ్‌లు రవికుమార్, శారద, శంకర్, ఎంపీటీసీలు గురిజాల వెంకన్న, లంగారి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌గౌడ్, జావిద్ అలీ, జావిద్ హుస్సేన్, మహేష్, దేవాజీ, తులసీరామ్ పాల్గొన్నారు.

## ప్రజలని మోసం చేసే బీఆర్ఎస్, బీజేపీలను తరిమి కొట్టాలి

**భైంసా :** ప్రజలను మోసం చేసే బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలను ప్రజలు తరిమి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ శాసన సభ పక్ష నాయకులు బట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజానర్సింహా అన్నారు. శుక్రవారం భైంసాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో హత్ సే హత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి శుక్రవారం పాదయాత్రను ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కేసీఆర్ విస్మరించారని అన్నారు. బంగారు తెలంగాణను తాగు బోతుల తెలంగాణగా మార్చారని అన్నారు. రుణ మాఫీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏమయ్యాని ప్రశ్నించారు. హామీలను విస్మరించిన బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలని అన్నారు. నరేంద్ర మోడీ హయంలో పేద ప్రజలు నలిగి పోతున్నారని అన్నారు. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్, ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరిచారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్టం సుభిక్షంగా ఉండేదని అన్నారు. తెలంగాణ రాష్టం ఇచ్చిన ఘనత సోనియా గాంధీదేనని అన్నారు. రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రజల్లో తీసుకు వెళ్లేందుకు పాదయాత్రలు చేపట్టడం జరుగుతుందన్నారు. జాతి ఐక్యత కోసం 4వేల కిలోమీటర్లు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని అన్నారు. మతాలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్న బీజేపీని తరిమి కొట్టాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొందండ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు, స్థానిక నాయకులు ఆనంద్‌రావు పటేల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ మంజూరుకు జెడ్పీటీసీకి వినతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని ఆడ ప్రాజెక్టు వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ప్రాజెక్ట్ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో జడ్పీటీసీ నాగేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి విజయకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ ప్రాజెక్టు సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మించినట్లయితే తమ సంఘానికి ఎంత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జడ్పీటీసీ స్పందిస్తూ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యేతో పాటు ఇతర నాయకుల దృషికి తీసుకువెల్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో మత్స్యశాఖ కార్యాలయ డాటా ఎంట్రీ ఆపరేటర్ తిరుపతి, మత్స్యకార సంఘం అధ్యక్షులు హుండే బిసన్, కార్యదర్శి డోకే తిరుపతి, ఉప అధ్యక్షులు బామ్మే శ్రవణ్, హుండే సుభాష్ పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో,
- ఖానాపూర్ వ్యాపారస్తుల బందుకు పిలుపు



నవతెలంగాణ-ఖానాపూర్

అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని శుక్రవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఖానాపూర్ తెలంగాణ తల్లి చౌరస్తాలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులకు ఒకరోజు బంధు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు రాజుర సత్యం, నాయని సంతోష్ మాట్లాడుతూ గురువారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లక్కీడ్రాలో నిరుపేదలకు అన్యాయం జరిగిందని, అనర్హులకు లక్కీడ్రాలో ఇండ్లు వచ్చాయని దీనివల్ల అసలైన లబ్దిదారులకు అన్యాయం జరిగిందన్నారు. అధికారులతో సర్వే నిర్వహించి, నిరుపేదలను గుర్తించినప్పటికీ నేరుగా లబ్దిదారులకు ఇవ్వకుండా లక్కీడ్రా నిర్వహించడంపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జాబితాలో ఉన్న అనర్హుల గుర్తించి వారిని తొలగించాలని, అసలైన లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్‌లు అందజేయాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు షబ్బీర్ పాషా, దయానంద్, కడార్ల గంగ నర్సయ్య, తోట సత్యం, నిమ్మల రమేష్, జహీర్, వర్మ ఉన్నారు.

## జన్మదినం సందర్బంగా పలకల పంపిణీ

నవతెలంగాణ- లోకేశ్వరం

మండలంలోని కనకాపూర్ గ్రామానికి చెందిన ఈర్ల గణేష్ అనిత దంపతుల కుమార్తె అనుదీప్తి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఆమె చదువుతున్న అంగన్‌వాడీ 1వ సెంటర్‌లో 29 మంది విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేశారు. అనవసర ఖర్చులను ఇలా చదువుకునే విద్యార్థుల కోసం వెచ్చించడం అభినందనీయమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో డోడర్నా సర్పంచ్ మృతి

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని డోడర్నా గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ శానుర్ బేగం(87 )గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు.గ్రామ పంచాయతి సర్పంచ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు మండల బీఆర్ఎస్ సర్పంచ్‌లు, కార్యకర్తలు తరలివచ్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియలు మండల కేంద్రమైన కుభీర్ జమ మసీదు కబరాస్తాన్‌లో నిర్వహించారు.

## పులాజి బాబా ధ్యాన మందిరానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని సాలెగూడా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పులాజి బాబా ధ్యాన మందిరానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ వినోద్, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావుతో కలిసి శుక్రవారం విద్యుత్ శాఖ ఎస్ఈ వాసుదేవ్, ఏడిఈ శ్రీనివాస్, ఏఈ ఫిరోజ్ ఖాన్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన మందిరానికి కరెంటు స్తంభాలు వేయడంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. అనేకమంది భక్తులు ప్రతిరోజు వెళ్తారని విద్యుత్ సౌకర్యంపై అధికారులు శ్రద్ధ చూపాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు చాపిడి సురేష్, పూలజీ బాబా కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, రాజారామ్, కమలాకర్ పాల్గొన్నారు.

## కుక్కల బెడద నివారించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మునిసిపాలిటీలోని 22వ వార్డులో స్వైరవిహారం చేస్తున్న వీధి కుక్కల బెడద నివారించాలని కౌన్సిలర్ అన్నబోయిన లావణ్యముదిరాజ్ శుక్రవారం మునిసిపల్ కమిషనర్ అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. కౌన్సిలర్ మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే జనాలను, బడి పిల్లలను కరవడానికి వస్తున్నాయని తెలిపారు. మార్కెట్‌కు రావాలంటే జనాలు భయపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కుక్కల బెడద నుండి తప్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో నాయకులు శరథ్ ముదిరాజ్ ఉన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు అధ్యక్షతన నిర్వహించిన సర్వ సభ్య సమావేశం సాదాసీదాగా కొనసాగింది. పలు శాఖల అధికారులు ఎవరు కూడా హాజరు కాకపోవడంతో సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో నెలకొన్న సమస్యల గురించి ఎవరితో చర్చించాలని పలువురు సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చంద్రకళ, ఎంపీడీఓ సురేష్, డిప్యూటీ తహసీల్దార్ శంకర్ నాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు

నవతెలంగాణ- లోకేశ్వరం

మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం వద్ద శుక్రవారం రైతులు యూరియా కోసం బారులు తీరారు. గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడే ఓపిక లేకపోవడంతో క్యూలైన్‌లో తమ వంతుగా చెప్పులను ఉంచుతూ ఎరువులు తీసుకునేందుకు పడిగాపులు కాశారు. ఒక్కొక్క రైతుకు ఐదు యూరియా బస్తాలు మాత్రమే ఇస్తామని సిబ్బంది చెప్పడంతో అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేసిన రైతులు వారి కుటుంబ సభ్యులు సైతం క్యూలో నిలబడాల్సి వచ్చిందని రైతులు పేర్కొన్నారు. రైతులకు యూరియా తిప్పలు తప్పడంలేదని, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

బిజినెస్

## 11 మంది మహిళా ఔత్సాహికవేత్తలకు మద్దతు

- 'లెవల్ అప్' ప్రోగ్రాం మద్దతు



హైదరాబాద్ : దేశంలోని ప్రముఖ కోవర్కింగ్ కమ్యూనిటీలలో ఒకటైన 91 స్ప్రింగ్ బోర్డ్, గూగుల్ ఫర్ స్టార్టప్స్ (జీఎఫ్ఎస్) భాగస్వామ్యంలో హైదరాబాద్ నుండి 11 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతును ఇస్తున్నట్లు ఇరు సంస్థలు తెలిపాయి. తమ 'లెవల్ అప్' ప్రొగ్రామ్ మొదటి గ్రూప్ కోసం వీరిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నాయి. ఇది దేశవ్యాప్త వర్చువల్ యాక్సిలరేటర్ ప్రోగ్రామని 91 స్ప్రింగ్ బోర్డ్ తెలిపింది. ఇది మహిళా పారిశ్రామికవేత్తలు తమ స్టార్టప్‌లకు నిధులు సమకూర్చ డానికి, వారు తమ వ్యాపారాలను పెంచుకోవడానికి వీలు కల్పిస్తుం దని పేర్కొంది. ఈ మహిళా పారిశ్రామికవేత్తలు ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణం, సాఫ్ట్ వేర్, ఇంటర్నెట్, రవాణా, ఇతర పరిశ్రమల రంగాలలో టెక్ వ్యాపారాలను నడుపుతున్నారని 91 స్ప్రింగ్ బోర్డ్ సీఈఓ ఆనంద్ వేమూరి తెలిపారు.

## ప్రయివేటు వినిమయంతో వృద్ధి

- యూనియన్ అసెట్ మేనేజ్‌మెంట్ అంచనా

హైదరాబాద్ : ప్రయివేటు వినిమయం, ప్రభుత్వ పెట్టుబడులు పెరగడం ద్వారా రాబోయే ఏళ్లలో భారత ఆర్థికాభివృద్ధి రేటు పెరగనుందని యూనియన్ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ ఈక్విటీ కో-హెడ్స్ సంజయ్ బెంబాల్కర్, హార్థిక్ బోరాలు పేర్కొన్నారు. వచ్చే రెండు దశాబ్దాలు ఈ రెండే వృద్ధికి ప్రధాన ఇంధనంగా ఉండనున్నాయన్నారు. 55 శాతం పైగా జీడిపి ప్రయివేటు వినియోగం ద్వారానే వస్తుందన్నారు. కార్లను సొంతం చేసుకోవడం, విద్యుత్ వినియోగం, ఇంటర్నెట్ వాడకం ద్వారా ప్రయివేటు, ప్రభుత్వ పెట్టుబడులు పెరగనున్నాయన్నారు.

## ఫైబ్ ఏడో వార్షికోత్సవం

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశంలో వినియోగదారులకు రుణాన్ని అందించే అతి పెద్ద యాప్ ఫైబ్ 7వ వార్షికోత్సవంలోకి ప్రవేశించి. వినియోగదారులకు కంపెనీ రూ.10,000 కోట్ల విలువైన 4 మిలియన్ల రుణాలను వితరణ చేసింది. ఈసందర్భంగా ఫైబ్ సహ- వ్యవస్థాపకుడు, సీఈఓ అక్షయ్ మెహ్రోత్రా మాట్లాడుతూ... యువ వర్కింగ్ ప్రొఫెషనల్స్ కు నగదు రుణాలు ఇచ్చే అంశంలో తాము తమ కస్టమర్-ఫస్ట్ ఫిలాసఫీకి కట్టుబడి ఉన్నందుకు ఫైబ్ లో తాము గర్విస్తున్నామన్నారు. వినియోగదారుని డేటాకు మెరుగైన సాంకేతికత, భద్రతను అందించేందుకు తాము చేస్తున్న నిరంతర ప్రయత్నాలు ఈ కొత్త యాప్ లాంచ్ ద్వారా మరింత మెరుగు పరచబడతాయన్నారు. ఈ కొత్త యాప్ విడుదల చేసిన ఫైబ సహ-వ్యవస్థాపకుడు, సీఎఫ్ఎ ఆశిష్ గోయల్ మాట్లాడుతూ... తమ వినియోగదారులకు ఆర్థిక సేవలను సులభంగా అందుబాటులోకి తీసుకు రావడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

## రూ.199 మహిళలకు విటమిన్ డి పరీక్షలు

- అపోలో డయాగ్నోస్టిక్స్ తో జతకట్టిన హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్

నవతెలంగాణ-హైదరాబాద్

ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో విటమిన్ డి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించేందుకు హెచుఎల్ వారి హార్లిక్స్ ఉమెన్స్ ప్లస్ దేశ వ్యాప్తంగా అపోలో డయాగ్నోస్టిక్స్ తో భాగస్వా మ్యాన్ని కుదుర్చుకుంది. ఈసందర్భంగా హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ న్యూట్రిషన్ విభాగం ఉపాధ్యక్షుడు కృష్ణన్ సుందరం మాట్లాడుతూ... భారతదేశంలో విటమిన్ డి లోపం చాలా సాధారణమైన విషయం కాగా, ఈ సమస్య గురించి అందరిలో అవగాహన చాలా తక్కువగా ఉందన్నారు. రూ.199లకే మహిళలు విటమిన్ డి లోపాన్ని పరీక్షించుకునేందుకు, వారి ఎముకల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలనే దానిపై మరింత సమాచారాన్ని పొందేందుకు అనుమతిస్తుందన్నారు.

## వేయి ఉద్యోగాల వరకు సృష్టించడమే యూపీఎస్ లక్ష్యం

నవతెలంగాణ-హైదరాబాద్

యూపీఎస్ భారతదేశంలో దాని సాంకేతిక కేంద్రాల నెట్వర్క్ ను విస్తరించడానికి 15-20 మిలియన్ల మధ్య వ్యూహాత్మక పెట్టుబడిని చేస్తోంది. ఈ కేంద్రాలు యూఎస్, యూరోప్ లో ఇన్-హౌస్ సాంకేతిక అభివృద్ధికి బాధ్యత ఉన్న యూపీఎస్ సాంకేతిక బృందాల ఉనికిని పూరిస్తాయి. యూపీఎస్ ఈ కేంద్రాల ద్వారా దేశీయ ఉద్యోగ సృష్టికి కట్టుబడి ఉంది. 2025 చివరికి కనీసం 1,000 ఉద్యోగుల వరకు తీసుకోడాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఈసందర్భంగా యూపీ ఎస్ ఈవీపీ, చీఫ్ డిజిటల్, సాంకేతిక అధికారి బాల సుబ్రమణియన్ మాట్లాడుతూ.. యూపీఎస్ భారతదేశానికి కట్టుబడి ఉందన్నారు.

## ఇండియా బుక్ఆఫ్ రికార్డ్స్‌కి నెక్సాన్ ఈవీ

నవతెలంగాణ-హైదరాబాద్

భారతదేశపు ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారు, దేశంలో ఈవీ పరిణామానికి మార్గదర్శకుడైన టాటా మోటార్స్, అత్యంత విశ్వసనీయ, డ్రివెన్ ఈవీ - నెక్సాన్ ఈవీ ఒక ఈవీ వేగవంతమైన కాశ్మీర్ నుంచి కన్యాకుమారి డ్రైవ్ ను కవర్ చేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో విజయవంతంగా ప్రవే శించిందని గర్వంగా ప్రకటించింది. ఈసం దర్భంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహి కల్స్ లిమిటెడ్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ఎండీ శైలేష్ చంద్ర మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా గొప్ప ఛార్జింగ్ మౌలిక సదుపాయాల లభ్యతకు ఈ విజయం నిదర్శనమన్నారు. దేశవ్యాప్తంగా టాటా పవర్ ఉనికిని మరింత బలోపేతం చేసిందని తెలిపారు. 75కేఎంఎస్ -100కేఎంఎస్ మధ్య క్రమ వ్యవధిలో ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్ ఉందని, ఇది భారతదేశ ఈవీ పర్యావరణ వ్యవస్థకు గొప్ప ఫీట్ అన్నారు.

## దక్షిణాదిలో విస్తరించిన లుపిన్ డయాగ్నోస్టిక్స్

నవతెలంగాణ-హైదరాబాద్

అంతర్జాతీయంగా ఫార్మా రంగంలో అగ్రగామి సంస్థ లుపిన్ లిమిటెడ్ (లుపిన్) దక్షిణాది విస్తరణలో భాగంగా తమ నూతన ప్రాంతీయ రెఫరెన్స్ లేబరేటరీని హైదరాబాద్ లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ రీజనల్ రెఫరెన్స్ లేబరేటరీ, లుపిన్ డయాగ్నోస్టిక్స్ ప్రస్తుత నెట్వర్క్ దేశవ్యాప్తంగా 380కు పైగా లుపి మిత్రా (లుపిన్ ఫ్రాంచైజీ కలెక్షన్ కేంద్రాలు), 23 లేబరేటరీలకు జోడించడం జరుగుతుంది. నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరికీ చేరువ చేయడంతో పాటుగా అందుబాటు ధరలలో ఉంచడానికి లుపిన్ డయాగ్నోస్టిక్స్ కట్టుబడింది. ఈ లేబరేటరీ ప్రారంభంతో, లుపిన్ డయాగ్నోస్టిక్స్ అత్యధిక నాణ్యత కలిగిన, ఆధారపడతగిన డయాగ్నోస్టిక్ సేవలను హైదరాబాద్ పాటుగా చుట్టుపక్కల నగరాల వినియోగదారులకు అందించనుంది. "దేశవ్యాప్తంగా వ్యక్తులతో పాటుగా కుటుంబాలకు సైతం అందుబాటు. ధరలలో ఆరోగ్య సంరక్షణ సేవలను అందించాలనే మా లక్ష్యాన్ని కొనసాగిస్తుండటం పట్ల సంతోషంగా ఉన్నాము". అని లుపిన్ డయాగ్నోస్టిక్స్ సీఈఓ రవీంద్రకుమార్ అన్నారు.

## అమేజాన్ సూపర్ వేల్యూ డేస్‌తో హెూలీ సంబరాలు

నవతెలంగాణ-హైదరాబాద్

తమ పరిపూర్ణమైన హెూలీ పార్టీని నెరవేర్చడానికి అమేజాన్ ఫ్రెష్ పై సూపర్ వేల్యూ డేస్ సమయంలో కస్టమర్స్ తమ షాపింగ్ అవసరాలకు 45% వరకు డిస్కౌంట్ పొందవచ్చు. నిత్యావసరాలు, ఇంకా ఎన్నో వాటి పై ఆఫర్స్ తో కస్టమర్స్ 1 నుండి 7 మార్చి వరకు షాపింగ్ అందుబాటులో ఉంటుంది. తమ మొదటి అమేజాన్ ఫ్రెష్ ఆర్డర్ పై ప్రైమ్ కస్టమర్స్ రూ 250 వరకు, రెగ్యులర్ అమేజాన్ కస్టమర్స్ రూ. 200 వరకు క్యాష్ బ్యాక్ ను పొందవచ్చు. ఐసీఐసీఐ క్రెడిట్ - డెబిట్ కార్డ్ కనీస కొనుగోలుకు రూ 2,500 , డిస్కౌంట్స్ రూ 300 వరకు 4 నుండి 7 మార్చి 2023 వరకు తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు.

# పారిశ్రామిక వాడలో అందని వైద్యం

### ఈఎస్ఐ దవాఖానా జాడేదీ..

- 60 వేల మంది కార్మికులు.. 400 పైగా పరిశ్రమలు
- బొల్లారంలో స్థల సేకరణ.. భవన నిర్మాణం పట్ల అశ్రద్ధ
- డిస్పెన్సరీల్లో వైద్య పరీక్షల్లేవ్..మందుగోలి కరువు
- 100 పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ పోరాటాలు

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ మెడికల్ హబ్‌గా మారుతుంది. అత్యాధునిక ఆస్పత్రులు, వైద్య కళాశాలలు విస్తరిస్తున్నాయి.. అయితే, పారిశ్రామిక వాడల్లో కార్మికులకు ఉచిత వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఇక్కడ వేలాది మంది కార్మికులు, కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. జబ్బు చేస్తే మెరుగైన వైద్యం అందే పరిస్థితి లేదు. డిస్పెన్సరీల్లో మందుగోలి సైతం దొరకదని ఆవేదన చెందుతున్నారు. అత్యాధునిక సౌకర్యాలతో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం, బొంతపల్లి, గడ్డపోతారం, ఖాజీపల్లి పారిశ్రామిక వాడలుగా విస్తరించాయి. ఈ ప్రాంతంలో సుమారు 400కి పైగా వివిధ రకాల పరిశ్రమలు ఉన్నాయి. వీటిల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. మహారాష్ట్ర, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, కర్నాటక, తమిళనాడు, ఏపీతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వలసొచ్చిన కార్మికులున్నారు. ఈ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడంతో కార్మికులకు అత్యవసర సమయాల్లో వైద్యం అందడం లేదు. పరిశ్రమల్లో నిత్యం పొల్యూషన్ మధ్య పనిచేయడం, కుటుంబాలు ఆ ప్రాంతంలోనే నివసించడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. కెమికల్, ఫార్మా, ఇతర పరిశ్రమల్లో ప్రమాదాలు తరచూ జరగడంతో కార్మికులు గాయాలపాలవుతున్నారు. సరైన సమయానికి వైద్యమందక జనవరి మాసంలో జరిగిన ప్రమాదాల్లోనే ఆరుగురు కార్మికులు చనిపోయారు. ఇటీవల కాలంలో గడ్డపోతారం, బొల్లారం, బొంతపల్లి, పటాన్‌చెరు, ఖాజీపల్లిలో వివిధ పరిశ్రమల్లో 58 అగ్ని ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 45 మంది కార్మికులు చనిపోయారు. 161 మంది గాయపడ్డారు. అత్యవసర వైద్యమందకపోవడం వల్ల కొందరు చనిపోయారు. స్థానికంగా ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు కోరుతున్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని సీఐటీయూ అనేక పోరాటాలు



చేసింది.

### 100 పడకల ఆస్పత్రి అవసరం

పారిశ్రామిక వాడలో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరి కుటుంబ సభ్యులతో కలిసి లక్షకు పైగా కార్మిక జనాభా ఉంది. కార్మికుల కోసం బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం చేయాలని స్థలం సేకరించారు. మూడేండ్లు కావస్తున్నా ఆస్పత్రి నిర్మించలేదు.

కనీసం పునాది కూడా తవ్వలేదు. స్థానికంగా మెరుగైన వైద్యం అందించేందుకు బొల్లారంలో వంద పడకల ఆస్పత్రి నిర్మించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సిటీస్కానింగ్, ఎంఆర్ఐ, ఇతర వైద్య పరీక్షలు, ఆపరేషన్లు, అత్యవసర వైద్యం, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది, అంబులెన్స్, అవసరమైన మందుల సౌకర్యం అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

### వంద పడకల ఆస్పత్రి నిర్మించాలి



పారిశ్రామిక వాడల్లో ఉన్న కార్మికులకు మెరుగైన వైద్య సదుపాయాల కోసం బొల్లారంలో అత్యాధునిక సదుపాయాలతో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలి. ఆస్పత్రి కోసం గతంలోనే స్థలం సేకరించారు. నిర్మాణం గురించి పట్టించుకోవడంలేదు. ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు అనేకసార్లు లేఖలు రాశాం. విన్నతిపత్రాలిచ్చాం. పారిశ్రామిక ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉండటం వల్ల అత్యవసర వైద్యం కోసం దూరం వెళ్లాల్సి వస్తే ఇబ్బందులు కల్గుతున్నాయి.

- కె.రాజయ్య- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు

### ఈఎస్ఐ ఆస్పత్రి లేక అవస్థలు



ఈఎస్ఐ ఆస్పత్రి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నాం. అనారోగ్యం పాలైతే డిస్పెన్సరీకి వెళ్తే గోలీలిచ్చి పంపుతున్నారు. బాచుపల్లికి వెళ్లి రావాలంటే ఇబ్బందిగా ఉంది. బొల్లారంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించి వైద్యం అందుబాటులోకి తేవాలి.

- కార్మికుడు ఉమేష్- బొల్లారం

### మొక్కుబడి డిస్పెన్సరీలు

కార్మికులకు వైద్యం అందించేందుకు ఈఎస్ఐ డిస్పెన్సరీలు పెట్టారు. బొంతపల్లిలో శిథిలావస్థలో ఉన్న అద్దె ఇంట్లో డిస్పెన్సరీ నడుస్తోంది. ఎప్పుడు కూలుద్దో అన్న టెన్షన్‌లో వైద్య సిబ్బంది ఉంటున్నారు. మరో డిస్పెన్సరీ రంగారెడ్డి జిల్లా బాచుపల్లిలో ఉంది. అక్కడికి సంగారెడ్డి జిల్లాలోని బొల్లారం, ఇతర కార్మికులు వెళ్లి వైద్యం చేయించుకోవాలంటే ఇబ్బందిగా ఉందంటున్నారు. బాచుపల్లిలో ఉన్న డిస్పెన్సరీని బొల్లారానికి మార్చాలని కార్మికులు, సీఐటీయూ ఎప్పటి నుంచో పోరాడుతున్నాయి. అత్యవసర పరిస్థితిలో సనత్‌నగర్‌లో ఉన్న ఆస్పత్రికి వెళ్లితే ఇన్‌పేషెంట్లకు మాత్రమే వైద్యం అందుతోంది.

# ఇంటర్ విద్యార్థుల కోసం టెలీ మానస్

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే.

ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్ట్‌ల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## ఇంటర్ విద్యార్థుల కోసం 'టెలీ మానస్'

- పరీక్షల పట్ల ఒత్తిడి ఉంటే ఫోన్ చేయండి
- టోల్‌ఫ్రీ నెంబర్ 14416
- 24 గంటలూ అందుబాటులో : నవీన్ మిట్టల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయాన్ని, ఒత్తిడిని పోగొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించింది. 24 గంటలూ విద్యార్థులకు టెలీ మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ ద స్టేట్స్ (టెలీ మానస్)ను ఇంటర్ బోర్డు అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలి కాలంలో ఇంటర్ విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్ వార్షిక, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలతోపాటు ఫలితాలు వెల్లడించేంత వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులెవరైనా పరీక్షల పట్ల భయం, ఒత్తిడి లేదంటే ఇంటర్ విద్యకు సంబంధించిన ఇతర ఏదైనా సమస్యలుంటే సైకాలజిస్టులు, సైకియాట్రిస్ట్‌ల దృష్టికి తీసుకొస్తే కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. ఇది ఉచితంగా అందించే సేవలని స్పష్టం చేశారు. టెలీ మానస్ టోల్‌ఫ్రీనెంబర్ 14416కు ఫోన్ చేయాలని కోరారు. టెలీ మానస్ సేవలు కౌన్సిలింగ్, సైకో సోషల్ సపోర్టు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డిస్ట్రిక్ట్ మెంటల్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ఉచితంగా సైకియాట్రిక్ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

# ఇంటర్ పరీక్షలను విజయవంతంగా నిర్వహిద్దాం : మంత్రి సబిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఈనెల 15 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపట్టిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం మంత్రిని హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం (టీఎస్‌జీసీసీఎల్ఏ-475) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి రమణారెడ్డి, డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ కలిశారు. గతనెలలో ప్రారంభమై ఈనెల రెండో తేదీ వరకు ఇంటర్ బోర్డు నిర్వహించిన జనరల్, ఒకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తమ సంఘం నుంచి మంత్రిని కలిసి ధన్యవాదాలు ప్రకటించారు. ఈనెల 15 నుంచి జరిగే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం తరపున అధ్యాపకులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణకు సంబంధించిన అన్ని విషయాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశాలు

- ప్రజాసంఘాల నిర్ణయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10,11 తేదీల్లో మండల కేంద్రాల్లో, 14,15 తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు, సభలు, సమావేశాలు నిర్వహించాలని ప్రజాసంఘాలు నిర్ణయించాయి. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె వెంకటేశ్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, ఏఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొప్పని పద్మ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేశ్, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు ఆశాలత మాట్లాడారు. ఆ సభలు, సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు.

# పగటి కలగానే మిగులుతుంది..

## బీజేపీకి కేరళలో చోటు లేదు : సీపీఐ(ఎం), కాంగ్రెస్

- ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్యవంతులు : ఐయుఎంఎల్

న్యూఢిల్లీ : మూడు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా తీవ్ర కలకలం రేపింది. న్యూఢిల్లీలో జరిగిన విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతూ, కేరళలో బీజేపీ కూటమి అధికారంలోకి రావటం తన కలగా ప్రధాని చెప్పుకొచ్చారు. అయితే కేరళకు సంబంధించి ఆయన కల..కలగానే మిగిలిపోతుం దని సీపీఐ(ఎం), కాంగ్రెస్, ఐయుఎంఎల్ పార్టీలు స్పందించాయి. ఎన్డీయే అధికార రాష్ట్రాల జాబితాలో కేరళ చేరదని, క్షేత్రస్థాయిలో అలాంటి అవకాశమే లేదని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఆ పార్టీల నాయకులు వ్యాఖ్యానించారు. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఎం.ఎ.బేబి మాట్లాడు తూ, "ప్రధాని మోడీదంతా పగటి కల. కాషాయ పార్టీకి ఒక్క విషయం ఇక్కడ గుర్తుచేయాలి. కేరళలో ఆ పార్టీకి ఉన్న ఒకే ఒక్క స్థానం 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పోయింది. ఆ స్థానాన్ని లెఫ్ట్ ఫ్రంట్ కైవసం చేసుకుంది. కేరళలో బీజేపీ పరిస్థితి అత్యంత దయ నీయంగా ఉంది. దీనినిబట్టే ప్రధాని మోడీ కల.. నెరవేరే అవకాశమే కేరళలో లేదు" అని వివరించారు. కేరళ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.డి.సతీశన్ మాట్లాడుతూ, "కేరళలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశమే లేదు. ఎందుకంటే ఫాసిస్టు, ఫ్యూడల్ భావజాలానికి ఇక్కడి ప్రజలు మొదట్నుంచీ వ్యతిరేకం. బీజేపీ రాజకయాలకు ఇక్కడ స్థానమే లేదు. మతతత్వ శక్తులకు కేరళ ప్రజలు చోటివ్వరు. బీజేపీని అడ్డుకునేందుకు కాంగ్రెస్, యుడీఎఫ్ ఎప్పుడూ ముందుంటుంది" అని అన్నారు. కాంగ్రెస్ మిత్ర పక్షం 'ఐయుఎంఎల్' కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. "క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిపై ప్రధాని మోడీకి అవగాహన లేదు. మతతత్వ శక్తులు ఎన్నోమార్లు ఇక్కడ రాజకీయంగా గెలవడానికి ప్రయత్నించాయి. కానీ ఎన్నడూ అది సాధ్యపడలేదు. ఎందుకంటే ఇక్కడి ప్రజలు రాజకీయంగా చైతన్య వంతులు" అని ఐయుఎంఎల్ నాయకుడు ఎం.కె. మునీర్ అన్నారు. త్రిపుర, మేఘా లయ, నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోడీ చేసిన ప్రసంగం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించు కుంది. మైనార్టీల మద్దతుతో మూడు రాష్ట్రాల్లో బీజేపీ తన స్థానాన్ని ఎలాగైతే బలపర్చుకుందో, అలాగే కేరళలోనూ జరుగుతుందన్నారు.

# అగ్రి ఎక్స్‌పో రైతులకు ఎంతో మేలు

- ప్రారంభోత్సవంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



అగ్రి ఎక్స్‌పో నిర్వహించడం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శుక్రవారం హైదరాబాద్‌లో మూడు రోజులపాటు జరగనున్న అగ్రి ఎక్స్‌పో మంత్రి ప్రారంభించారు. దేశ నలుమూలలకు చెందిన 150కి పైగా ఎగ్జిబిటర్లు, 30 వేల మంది సందర్శకులు హాజరవుతారని తెలిపారు. అగ్రి స్టార్టప్స్ కోసం ప్రత్యేక విభాగమైన స్పార్క్‌బీ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసీఏఆర్), రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీల క్లస్టర్ జ్ఞాన కేంద్రం, గణనీయ సంఖ్యలో పాల్గొన్న పలు ప్రధాన పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇంత భారీస్థాయిలో అగ్రి ఎక్స్‌పో జరగడం ఇదే మొదటిసారి అన్నారు. వ్యవసాయంలో వివిధ రకాల యంత్రాలు, వినూత్న ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ ప్రదర్శన వినూత్న ఆవిష్కర్తలకు మాత్రమే కాకుండా రైతులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. కిసాన్ ఫోరమ్ కన్వీనర్ నిరంజన్ దేశ్‌పాండే, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలకు సంబంధించిన పలు వురు అతిథులు హాజరయ్యారు.

## అద్దంలా ఆర్ అండ్ బీ రోడ్లు : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ - హైదరాబాద్

రాష్ట్రంలో ఆర్ అండ్ బీ రోడ్లు అద్దంలా తయారవుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఎర్రమంజిల్ లోని ఆర్.అండ్.బీ ప్రధాన కార్యాలయంలో ఆర్ అండ్ బీ సెక్రటరీ శ్రీనివాస్ రాజు, స్పెషల్ సెక్రెటరీ విజయేంద్ర బోయి, ఈఎన్‌సీ రవీందర్ రావు, ఇతర అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 1170 పీరియాడికల్ రెన్యువల్ రోడ్ల మరమ్మతుల పనుల కోసం రూ . 2875 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని చెప్పారు. అందులో సుమారు రూ.570 కోట్లతో 232 పనులు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 ఏజెన్సీలు పనులు చేపట్టాయని, ప్రతీ ఏజెన్సీ వారానికి కనీసం ఒక పని పూర్తి చేయాలని ఆదేశించారు. కావున పురోగతిలో ఉన్న మిగతా 938 పనులను వారానికి 60 చొప్పున నెలలో 240 పనులు పూర్తి చేసేలా టార్గెట్ పెట్టుకొని పని చేయాలని మంత్రి అధికారులను అదేశించారు. ప్రణాళిక ప్రకారం మూడున్నర నుంచి నాలుగు నెలల్లోపు అంటే జూన్ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతీవారం తానే స్వయంగా రోడ్ల వర్క్ ప్రోగ్రెస్ పరిశీలిస్తానని మంత్రి అధికారులతో అన్నారు.

## హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయం

- ప్రారంభించిన టీఎస్ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు ఎండ్ టూ ఎండ్ సేవలను అందించడానికి వీలుగా హైదరాబాద్‌లో యూనిస్కాలర్స్ కార్యాలయాన్ని ఓపెన్ చేసింది. శుక్రవారం రాజ్‌భవన్ రోడ్డులో ఈ కార్యాలయాన్ని ఐఆర్ఎస్ఈ డైరెక్టర్ డాక్టర్ సతీశ్‌కుమార్‌తో కలిసి టీఎస్ఆర్టీసీ చైర్మెన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాల్లో విద్యనభ్యసించే వారికి మెరుగైన సేవలను అందించాలని ఆకాంక్షించారు. యూనిస్కాలర్స్ వ్యవస్థాపకులు అమిత్‌సింగ్ మాట్లాడుతూ...ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నైలలో తర్వాత హైదరాబాద్‌లో కార్యాలయం ప్రారంభించడం సంతోషకరంగా ఉందని చెప్పారు. విదేశీ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే విద్యార్థుల సంఖ్య హైదరాబాద్‌లో 135 శాతం పెరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నామన్నారు. స్టడీలోన్స్, ఆయా విశ్వవిద్యాలయాల్లో కోర్సుల బోధనను పోల్చడం, కెరీర్, కోర్సు మ్యాపింగ్, ఎస్‌టీపీ, ప్రాపర్టీ గైడ్‌లైన్స్, తదితర అంశాలపై సూచనలు, సలహాలు ఇచ్చేందుకు తమ సంస్థలో వంద మందికిపైగా కౌన్సిలర్లు ఉన్నారని వివరించారు.

## 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

2003 డిసెంబర్ 22కు ముందు నోటిఫికేస్ ఇచ్చి 2004 జనవరి ఒకటి తర్వాత నియామకాలు జరిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పాతపెన్షన్ వర్తింపజేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను రాష్ట్రంలోనూ అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎస్ యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

ఉమ్మడి రాష్ట్రంలో 2003 డియస్సీ నోటిఫికేషన్ 2003 నవంబర్‌లో ఇచ్చారని తెలిపారు. 2004 జులై నాటికి ఫలితాలు వెలువడ్డాయనీ, నియామక ఉత్తర్వులు మాత్రం 2005లో ఇచ్చారని చెప్పారు. అలాంటి ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్రంలో ఆరు వేల మంది, ఇతర శాఖల్లో మరో ఆరు వేల మంది ఉంటారు. వీరందరికీ పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.